


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 21 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : తిరుపతి | మంగళవారం 3 ఫిబ్రవరి 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 21 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : TIRUPATI | TUE 3 FEBRUARY 2026 | PRICE : 5/- RS


Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur



## నలుగురు మయన్మార్ మాఫియా సభ్యులను ఉరితీసిన చైనా

- మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంతో శిక్ష అమలు
- ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గత ఏడాది ఉరిశిక్ష విధించిన కోర్టు
- శిక్షను అమలు చేసినట్లు స్థానిక మీడియా వెల్లడి

- మిగతా 2లో



## దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా


- 90 ఏళ్ల వయస్సులో మెడిటేషన్ అనే ఆల్బమ్‌కు అవార్డు
- దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదన్న చైనా
- చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపణ

- మిగతా 2లో

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

## వైసీపీపై చంద్రబాబు ఫైర్

- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్




ఆంధ్రప్రదేశ్ లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. ఇందులో భాగంగానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన ఈ రోజు ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని చంద్రబాబు స్పష్టం చేశారు.తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు ఛీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.




## ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

### కూటమి ప్రభుత్వంపై రోజా ఫైర్

- చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి రోజా తీవ్ర విమర్శలు
- అధికారంలోకి రాగానే వైసీపీ నేతలపై దాడులు చేస్తున్నారని ఆరోపణ
- పలువురు మాజీ మంత్రులు, నేతల ఇళ్లపై దాడులు జరిగాయన్న రోజా
- ఇదేనా చంద్రబాబు చెప్పిన 'రూల్ ఆఫ్ లా' అని సూటి ప్రశ్న
- సాక్షి, డెక్కన్ క్రానికల్ కార్యాలయాలపైనా దాడులని వెల్లడి

తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైసీపీ నేతలు, వారి ఆస్తులు, పార్టీ కార్యాలయాలే లక్ష్యంగా దాడుల పరంపర కొనసాగుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఈ పరిస్థితులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్న 'రూల్ ఆఫ్ లా' (చట్టబద్ధమైన పాలన) ఇదేనా? అంటూ ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నేతలపై జరిగిన దాడుల జాబితాను ఆమె వివరించారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని, పేర్ని నాని, దాడిశెట్టి రాజా ఇళ్లతో పాటు, వల్లభనేని వంశీ, ముద్రగడ పద్మనాభం, భూమన కరుణాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వంటి సీనియర్ నేతల నివాసాలపై దాడులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. హిందూపురం

- మిగతా 2లో



# ఏపీ, తెలంగాణలకు హైస్పీడ్ రైళ్లు గేమ్ ఛేంజర్.. బెంగళూరుకు 2 గంటల్లో చేరుకోవచ్చు

- తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందన్న కేంద్రమంత్రి
- బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయింపు
- హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు మూడు హైస్పీడ్ రైళ్లు రానున్నాయని వెల్లడి

హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగు పెడతాయని, హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే పనులకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఈ హైస్పీడ్ రైళ్లు ఉభయ తెలుగు రాష్ట్రాలకు (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) గేమ్ ఛేంజర్‌గా మారతాయని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి చెన్నై, పుణే, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రానున్నాయని, దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల్లో వెళ్లవచ్చని అన్నారు. పుణేకు గంట 55 నిమిషాలు, చెన్నైకి 2 గంటల 55 నిమిషాల్లో చేరుకోవచ్చని అన్నారు.

## లోక్‌సభలో రాహుల్ VS కేంద్రం..

### ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వాగ్వాదం

- భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడిందనే మాట నేను చెప్పింది కాదు: రాహుల్ గాంధీ
- స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ నరవణే తన పుస్తకంలో రాశారని వెల్లడి
- ఈ పుస్తకం బయటకు వస్తే ప్రజలకు విషయం తెలుస్తుందని కేంద్రానికి భయం పట్టుకుందని వ్యాఖ్య
- దేశ భద్రతకు సంబంధించిన అంశాన్ని లోక్ సభలో లేవనెత్తేందుకు అనుమతించడం లేదని ఆరోపణ



లద్దాఖ్, డోక్లాం ప్రతిష్టంభన గురించి కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలతో గందరగోళం నెలకొంది. చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఓ మ్యాగజైన్ ప్రచురించింది. ఆ వివరాలను రాహుల్ లోక్‌సభలో ప్రస్తావించారు. ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్ చెబుతున్న పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని.. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని

- మిగతా 2లో




## మాకు ప్రాణహాని ఉంది..

### భద్రత కోసం హైకోర్టును ఆశ్రయించిన జోగి రమేశ్


- ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయని పిటిషన్‌లో ఆరోపణ
- దాడి జరుగుతున్నా పోలీసులు చోద్యం చూశారని ఆయన కుమారుడి ఆవేదన
- తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని కోర్టుకు విన్నపం
- లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ జరపనున్న హైకోర్టు

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ తన భద్రత విషయమై ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపిస్తూ, తనకు భద్రత కల్పించాలని

- మిగతా 2లో

# పిలిస్తే సిట్ విచారణకు వెళ్లి సహకరిస్తా

- ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణపై కవిత కీలక వ్యాఖ్యలు
- విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు
- త్వరగా పూర్తిచేసి దోషులను శిక్షించాలని డిమాండ్



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ట్యాపింగ్ వ్యవహారంలో విచారణను తొందరగా ముగించి దోషులకు శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిట్ విచారిస్తున్న విషయం తెలిసిందే

- మిగతా 2లో



## వైసీపీ నేతలతో సజ్జల, బొత్స కీలక భేటీ

- అంబటి అరెస్ట్ తో ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు
- తిరుమల ప్రతిష్ఠ దిగజార్చేలా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న సజ్జల, బొత్స
- వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ఏపీలో శాంతి భద్రతల వైఫల్యానికి ఎవరు కారణం?

శాంతి భద్రతల వైఫల్యం ఏ ప్రభుత్వానికైనా చెడ్డపేరు తెస్తుంది. ఎన్ని మంచి పనులు చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా శాంతిభద్రతల సమస్య మాత్రం ప్రజల్లోకి తొందరగా చొరబడుతుంది. గత వైసీపీ ప్రభుత్వంలోనూ అదే జరిగింది. నాడు జగన్ ప్రభుత్వం టీడీపీ నేతలపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడంతో పాటు అనేక రకాలుగా లా అండ్ ఆర్డర్ సమస్య ఆ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోవడానికి కారణమయింది. ఇప్పుడు అదే సమస్య కూటమి ప్రభుత్వంలోనూ స్పష్టంగా కనిపిస్తుంది. ఎక్కడ చూసినా ఘర్షణలు, హత్యలు, అత్యాచారాలు ప్రభుత్వానికి చెడ్డపేరును తెచ్చిపెడుతున్నాయి.

**శాంతి భద్రతలు...**

నియోజకవర్గాల స్థాయిలో శాంతి భద్రతలు అదుపు తప్పడంపై వాటి ప్రభావం రానున్న ఎన్నికల్లో పడే అవకాశముందన్న ఆందోళన సీనియర్ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. అందులో సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే ప్రజలకు తెలిసిపోతుంది. పోలీసులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కానీ పోలీసుల తీరు కూడా ఆక్షేపణీయంగానే కనిపిస్తుంది. ఎవరి నుంచి వచ్చిన ఆదేశాలు మాత్రమే తెలియదు కానీ మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ ల ఇళ్లపై దాడులు జరిగిన సమయంలో పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరించడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు. ఇంత బీభత్సం జరుగుతున్నా పోలీసులు పట్టనట్లు వ్యవహరించడాన్ని బట్టి చూస్తే శాంతిభద్రతల పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

**వివాదానికి కారణమైన ఫ్లెక్సీలను...**

అసలు వివాదానికి కారణమైన ఫ్లెక్సీలను ముందుగానే పోలీసులు తొలగించి ఉంటే ఇంత రచ్చ జరిగి ఉండేది కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. రెండు రాజకీయ పార్టీల మధ్య పోరు ఉన్న సమయంలో వివాదాస్పద ఫ్లెక్సీలను పెడితే ఖచ్చితంగా అక్కడ శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతాయని చెప్పాలి. ఆ మాత్రం కూడా తెలియకుండా పోలీసు శాఖ నిద్రమత్తులో జోగుతుండటాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. ఆరోజు ఫ్లెక్సీని తొలగించి ఉంటే ఇటు టీడీపీ, అటు వైసీపీ నేతల మధ్య ఘర్షణ తలెత్తి ఉండేది కాదని, అలాగే మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేసిన వారిపై కేసులు పెడితే జోగి రమేష్ ఇంటిపై దాడికి సాహసించి ఉండే వారు కాదన్నది కూడా అంతే వాస్తవమని న్యాయవాదులు కూడా చెబుతున్నారు. ఏపీలో జరుగుతున్న ఈ వివాదాలకు పోలీసుల వైఫల్యమే కారణమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది.

# వైసీపీ నేతలతో సజ్జల, బొత్స కీలక భేటీ

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టించాయి. ఈ క్రమంలో రాంబాబుపై కేసు నమోదు కావడం... కోర్టు ఆయనకు రిమాండ్ విధించడం తెలిసిందే. తాజాగా, మరో మాజీ మంత్రి జోగి రమేశ్ పై కూడా కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల వైసీపీ నేతలతో పార్టీ ముఖ్య నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఈ రెండు ఉమ్మడి జిల్లాలకు చెందిన మాజీ మంత్రులు, జిల్లాల పార్టీ అధ్యక్షులు, సమన్వయకర్తలు హాజరయ్యారు. ఇటీవల చోటు చేసుకుంటున్న అంశాలపై పార్టీ నేతలు ఎలా స్పందించాలనే అంశంపై సజ్జల, బొత్స సూచనలు చేశారు. తిరుమల ప్రతిష్ఠ దిగజార్చే విధంగా కూటమి వ్యవహరిస్తోందని ఈ సందర్భంగా నేతలు అన్నారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను నిలువరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. వాస్తవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని చెప్పారు. పార్టీ నేతలకు భద్రత కల్పించేందుకు పోరాటం చేయాలని తెలిపారు.

# ఇదేనా మీ రూల్ ఆఫ్ లా?

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ కార్యాలయం, మార్గాని భరత్ కార్యాలయాలపై కూడా దాడి చేశారని తెలిపారు. అంతేకాకుండా, దేవినేని అవినాశ్, విడదల రజినిపై దాడికి యత్నించారని, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్‌పై దాడి జరిగిందని వివరించారు. తనపై కూడా ఓ వ్యక్తిని ప్రయోగించి బూతులతో దాడి చేయిస్తున్నారని రోజా ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ దాడులు కేవలం రాజకీయ నాయకులకే పరిమితం కాలేదని, పత్రికా కార్యాలయాలపైనా జరిగాయని రోజా ఆరోపించారు. సాక్షి, డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థల ఆఫీసులపై జరిగిన దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకోవడం దారుణమని, చంద్రబాబు పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతోందని రోజా విమర్శించారు. ఈ దాడులన్నింటికీ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని ఆమె స్పష్టం చేశారు.

# లోక్‌సభలో రాహుల్ VS కేంద్రం..

## ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వాగ్వాదం

- మొదటి పేజీ తరువాయి

రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు.దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభను అవమానించేలా రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా మండిపడ్డారు. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..వార్తాపత్రికల క్లిప్పింగులు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై, ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్‌కు సూచించారు. మరోవైపు రాహుల్ మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో సభాకార్యకలాపాలకు అంతరాయం కలగడంతో లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

# పిలిస్తే సిట్ విచారణకు వెళ్లి సహకరిస్తా

- మొదటి పేజీ తరువాయి

. ఈ కేసులో అధికారులకు సహకరించేందుకు తాను సిద్ధమని చెప్పారు. అధికారులు పిలిస్తే తాను విచారణకు హాజరవుతానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈ రోజు ఉదయం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ మొదలై రెండు సంవత్సరాలు గడించిందని గుర్తుచేశారు. విచారణ సుదీర్ఘంగా కొనసాగడంపై విమర్శలు గుప్పించారు. విచారణ ఇంకెప్పుడు ముగుస్తుందని, దోషులను ఎప్పుడు శిక్షిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిట్ విచారణలో ఏం జరిగిందనే వివరాలను కేసీఆర్ బయటపెడతారని భావిస్తున్నట్లు ఆమె చెప్పారు. కేసు విచారణనే తప్పుబడుతున్నట్లు కేటీఆర్ మాట్లాడటం సరికాదని కవిత అభిప్రాయపడ్డారు. చట్టాలను గౌరవించాల్సిన బాధ్యత, అధికారులకు సహకరించాల్సిన విధి ప్రతీ పౌరుడిపైనా ఉందని వ్యాఖ్యానించారు. గుంట నక్కలతో కలిసి డ్రామాలాడుతోందంటూ కాంగ్రెస్ పార్టీపై ఆమె మండిపడ్డారు. తన ఫోన్ ను, తన భర్త ఫోన్ ను ట్యాప్ చేశారనే అనుమానిస్తున్నట్లు చెప్పిన కవిత.. సిట్ విచారణకు అధికారులు పిలిస్తే వెళతానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# మాకు ప్రాణహాని ఉంది..

- మొదటి పేజీ తరువాయి

కోరుతూ ఆయన లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు ఆయన కుమారుడు జోగి రోహిత్ కుమార్ కూడా హైకోర్టులో మరో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు.తమ ఇంటిపై దాడి జరిగే అవకాశం ఉందని పోలీసులకు ముందుగానే సమాచారం ఇచ్చినా వారు స్పందించలేదని రోహిత్ తన పిటిషన్‌లో ఆరోపించారు. గుంపులుగా వచ్చిన వ్యక్తులు దాడి చేస్తుంటే, అక్కడే ఉన్న పోలీసులు నిలువరించకుండా కేవలం ప్రేక్షకపాత్ర పోషించారని ఆయన పేర్కొన్నారు. తమకు, తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, వెంటనే భద్రత కల్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

దాడికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆధారాలుగా కోర్టుకు సమర్పిస్తున్నట్లు పిటిషన్‌లో తెలిపారు. ఈ రెండు పిటిషన్లపై ఉన్నత న్యాయస్థానం కాసేపట్లో విచారణ జరపనుంది.

# నలుగురు మయన్మార్ మాఫియా సభ్యులను ఉరితీసిన చైనా

మయన్మార్ కేంద్రంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న కారణంగా నలుగురికి చైనాలో ఉరిశిక్ష అమలు చేశారు. ఈ మేరకు బాయి ఫ్యామిలీ మాఫియాకు చెందిన నలుగురికి ఉరిశిక్ష అమలు చేసినట్లు షెంజెన్ ఇంటర్మీడియేట్ పీపుల్స్ కోర్టు వెల్లడించింది. హత్యలు, టెలికాం మోసం, డ్రగ్ ట్రాఫికింగ్‌తో పాటు ఆరుగురు చైనీయుల మరణానికి కారణమైనట్లు తేలడంతో గత ఏడాది కోర్టు ఈ శిక్ష విధించింది. తాజాగా దానిని అమలు చేసింది.

ఆన్‌లైన్ మోసాలతో పాటు వివిధ కేసులు ఎదుర్కొంటున్న ఈ గ్యాంగులపై చైనా కొంతకాలంగా తీవ్ర చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మయన్మార్‌కు చెందిన నేర ముఠాకు చెందిన సభ్యులకు మరణశిక్షను అమలు చేసినట్లు ఇటీవల స్థానిక మీడియా పేర్కొంది.

వేల కోట్ల రూపాయల కుంభకోణాలు, జూద కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ మాఫియా, తమ వద్ద పనిచేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించిన 14 మంది చైనీయుల ప్రాణాలను తీసిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈక్రమంలో ముఠాలోని నలుగురికి శిక్షను అమలు చేసినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ శిక్షను ఎప్పుడు అమలు చేశారనేది తెలియరాలేదు.

# దలైలామాకు గ్రామీ అవార్డు.. తీవ్రంగా స్పందించిన చైనా

టిబెట్ బౌద్ధమత అత్యున్నత గురువు దలైలామా ప్రతిష్ఠాత్మక గ్రామీ అవార్డు గెలుచుకున్నారు. బెస్ట్ ఆడియో బుక్, నెరేషన్ అండ్ స్టోరీ టెల్లింగ్ రికార్డింగ్ జాబితాలో ఆయన ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. 90 ఏళ్ల వయస్సులో 'మెడిటేషన్' అనే ఆల్బమ్‌కు గాను దలైలామాను ఈ అవార్డు వరించింది. దలైలామాకు గ్రామీ అవార్డు ఇవ్వడాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. దీనిని ఉపయోగించుకుని చైనా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటాన్ని వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొంది.దలైలామా పూర్తిగా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఓ మీడియా సమావేశంలో అన్నారు. మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలకు పాల్పడుతున్న రాజకీయ ప్రవాసి అని ఆయనపై ఆరోపణలు గుప్పించారు.

ఈ అవార్డును బీజింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ఒక సాధనంగా ఉపయోగించుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దలైలామా మతం ముసుగులో చైనా వ్యతిరేక వేర్పాటువాద కార్యకలాపాలను ప్రోత్సహించే వ్యక్తి అన్నారు.

తనకు గ్రామీ అవార్డు రావడంపై దలైలామా స్పందించారు. ఇది తన వ్యక్తిగత విజయంగా చూడటం లేదని అన్నారు. శాంతి, కరుణ, పర్యావరణంపై శ్రద్ధ, మానవత్వం అనేవి మానవాళి శ్రేయస్సుకు అవసరమని పేర్కొన్నారు. గ్రామీ గుర్తింపు ఈ సందేశాలను మరింత విస్తృతంగా వ్యాప్తి చేయడంలో సహాయపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు.

# చంద్రబాబు ఆత్మరక్షణలో పడ్డారు: భూమన కరుణాకర్ రెడ్డి



తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి విషయంలో సీబీఐ నివేదిక వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మరక్షణలో పడ్డారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దీని నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే వైసీపీ నేతలపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారమే మాట్లాడానని చంద్రబాబు అంటున్నారని భూమన ఎద్దేవా చేశారు. టీటీడీకి ఈ బోర్డును పరిచయం చేసిందే జగన్ అని చెప్పారు. నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసే అవకాశమే లేదని సీబీఐ తెలిపిందని అన్నారు. చంద్రబాబు హయాంలోనే బోలేబాబా డెయిరీ నుంచి టీటీడీ నెయ్యి కొనుగోలు చేసిందని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక బోలేబాబాను డిస్ క్వాలిఫై చేశామని అన్నారు.

తాను చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు క్షమాపణ చెప్పినప్పటికీ దాడులు చేశారని భూమన మండిపడ్డారు. అంబటి ఇంటి మీదకు 3 వేల మంది రౌడీలను పంపించారని అన్నారు. జోగి రమేశ్ ఇంటిపై కూడా ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారని విమర్శించారు. పక్కా ప్రణాళిక ప్రకారమే అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడులు జరిగాయని అన్నారు.

# కాపుల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదు: నిమ్మల రామానాయుడు



కాపుల సంక్షేమం, అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి ఏమాత్రం లేదని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాపుల భవిష్యత్తు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే మాజీ మంత్రి అంబటి రాంబాబును అడ్డం పెట్టుకుని వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రామానాయుడు ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దివంగత తల్లిదండ్రులను ఉద్దేశించి అంబటి వాడిన భాష సభ్యసమాజం తలదించుకునేలా ఉందని, అంత దారుణంగా మాట్లాడుతున్నా జగన్ ఎందుకు వారించలేదని ప్రశ్నించారు. ఇది జగన్ దర్శకత్వంలోనే జరుగుతున్న డ్రామా అని స్పష్టమవుతోందన్నారు.

**చరిత్రను గుర్తుంచుకోవాలి**

చరిత్రను గుర్తుచేస్తూ.. బ్రిటిష్ కాలం నుంచి ఉన్న కాపు రిజర్వేషన్లను కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి రద్దు చేస్తే, దామోదరం సంజీవయ్య, చంద్రబాబు మాత్రమే వాటిని పునరుద్ధరించారని రామానాయుడు తెలిపారు. చంద్రబాబు ఎంతో కష్టపడి కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తే, అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ వాటిని రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కాపుల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగాను 'రౌడీ' అని, 'చంపితే తప్పేంటి' అని అన్న గౌతమ్ రెడ్డికి ఆరు నెలల్లోనే ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవి ఇచ్చి జగన్ సత్కరించారని మండిపడ్డారు. రంగా హత్యలో నిందితులుగా ఉన్నవారు వైసీపీ ప్రెస్‌మీట్లలో పక్కన కూర్చుని నీతులు చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కాపుల కోసం పోరాడుతానన్న ముద్రగడ పద్మనాభం తన పేరు చివర 'రెడ్డి' అని తగిలించుకున్న తర్వాత కాపుల గురించి మాట్లాడటం ఆయన మనస్సాక్షికే వదిలేస్తున్నామన్నారు.

**బూతుల వల్లే వైసీపీ ఓటమి**

అంబటి రాంబాబు, జోగి రమేశ్, కొడాలి నాని వంటి నేతల బూతుల పురాణం కారణంగానే వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయిందని, అధికారం కోల్పోయినా వారిలో మార్పు రాలేదని విమర్శించారు. లోకేశ్ పై జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలను మహిళాలోకం అసహ్యించుకుంటోందన్నారు. తప్పు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటే దానికి కులాన్ని ఆపాదించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పల్నాడు వెళ్లిన టీడీపీ నేతలు బొండా ఉమ (కాపు), బుద్ధా వెంకన్న (బీసీ)పై రాడ్లతో దాడి చేయించినప్పుడు జగన్‌కు వారి కులాలు గుర్తుకు రాలేదా అని నిలదీశారు.

**చట్టం తనపని తాను చేసుకుపోతుంది**

గతంలో టీడీపీ కార్యాలయంపై వైసీపీ గూండాలు దాడి చేసినప్పుడు అధికారంలో ఉన్న బొత్స సత్యనారాయణకు చట్టం గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పుడూ శాంతిభద్రతలకే పెద్దపీట వేస్తారని, తప్పు ఎవరు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని రామానాయుడు గుర్తుచేశారు. రంగాను అవమానించిన వారికి అండగా నిలుస్తున్న వైసీపీకి ఆయన పేరును ఉచ్ఛరించే హక్కు కూడా లేదని, అభివృద్ధిని పక్కనపెట్టి కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ నైజమని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

## బిట్రగుంట ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 2
బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు పలు సూచనలు చేశారు.



పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

## ఆండ్రాయిడ్ రోబోటిక్స్ క్విజ్‌లో ఎంజీఎం స్కూల్ విద్యార్థుల ఘనత చెన్నై నేషనల్ లెవెల్‌కు 30 మంది ఎంపిక

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి,02 :
శ్రీకాళహస్తిలోని ఎంజీఎం స్కూల్‌లో నిర్వహించిన ఆండ్రాయిడ్ రోబోటిక్స్ నేషనల్ లెవెల్ క్విజ్ కాంపిటీషన్ ఫలితాల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రైమరీ కేటగిరీలో 4వ తరగతి టీమ్ (5 మంది) విజేతలుగా, 5వ తరగతి టీమ్ (5 మంది) రన్నర్స్‌గా నిలిచారు. మిడ్ కేటగిరీలో 6వ తరగతి టీమ్ (5 మంది) విజేతలుగా, 7వ తరగతి టీమ్ (5 మంది) రన్నర్స్‌గా ఎంపికయ్యారు. హయ్యర్ కేటగిరీలో 9వ తరగతి టీమ్ (5 మంది) విజేతలుగా, 8వ తరగతి టీమ్ (5 మంది) రన్నర్స్‌గా నిలిచారు. ఈ విధంగా మొత్తం 30 మంది విద్యార్థులు చెన్నైలో జరగనున్న నేషనల్ లెవెల్ క్విజ్ కాంపిటీషన్‌కు ఎంపికయ్యారు. ఈ పోటీలో దేశవ్యాప్తంగా సుమారు 300 స్కూల్స్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ, ఇండియా వైడ్ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పాల్గొనడం గర్వకారణమని పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు సిద్ధం అయ్యేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకు ప్రశంసలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్‌మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



మీరు కావాలంటే ఇంకా షార్ట్ న్యూస్, బ్యానర్ హెడ్‌లైన్, లేదా సోషల్ మీడియా పోస్టు స్టైల్లో కూడా మార్చిచ్చేస్తాను



## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 2
కావలి కచేరి మెట్టలో వెలసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు జరుగు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కావలి ఎమ్మెల్యే దగుమాటివెంకటకృష్ణా రెడ్డి చేతులమీదుగా సోమవారం అవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరములు నుండి ఆధ్యాత్మిక శోభతో గోవింద నామ స్మరణాలతో ఈ ఉత్సవాలు చేయడం మనందరికీ శుభ పరిణామం అన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని అటు కొండ బిట్రగుంటలో ఇటు కచేరి మెట్టలో ఒకేసారి ఉత్సవాలు జరగటం చాలా ఆనందదాయకమని పేర్కొన్నారు. ఆలయ కమిటీ వారు ప్రతి సంవత్సరం కూడా బ్రహ్మాండమైన రీతిలో ఉత్సవాలు చేస్తున్నారని, స్వామివారిని పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రజలందరికీ స్వామి వారి కృప కటాక్షాలు ఇస్తున్నారని ఈ సంవత్సరం కూడా భక్తులందరూ కూడా పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకోవాలన్నారు. అలాగే ఆలయ కమిటీ వారు కూడా వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. తమ తరుపున ఉత్సవాలకు కావలసిన సేవలు అందిస్తామని పోలీసు, శానిటరీ, విద్యుత్ పరంగా తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీపాలక వర్గం అన్నవరంవెంకటసత్యనారాయణ, నరహరి హరిబాబు, తిరువీధి ప్రసాద్, మారుతీ రావు, హనుమకుమార్, ఆలయ అర్చకులు బుట్టా శేషాచార్యులు, అలహరినరసింహారావు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు



## నూతన కమిటీ హాల్ ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 2.
నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కాకుపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ స్థలంలో మానుగుంట మోహన్ రెడ్డి సొంత నిధులు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ బిల్డింగ్ ను ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా కాకుపల్లి గ్రామంలో పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ ను సొంత నిధులతో నిర్మించిన మానుగుంట మోహన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.పై కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ఏ.ఎం.సీ. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, గ్రామ సర్పంచ్ కోసూరు సుభాషిణి ఉప సర్పంచ్ సాల్మన్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సారంగం గున్నయ్య, కో క్లస్టర్ ఇంచార్జ్ కాకుపల్లి శివకుమార్, టిడిపి నాయకులు కోసూరు కేశవులు, ఉప్పాల ఈశ్వరయ్య, మానుగుంట మోహన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, దయాకర్ రెడ్డి, రాధాయ్య, గున్నం వేణు, రమణయ్య, మోహన్ రావు, రమేష్, సూర్యం, శ్రీను, బుజ్జమ్మ, మాలతి తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురం రైతులకు రాజముద్రతో పట్టాదారు పుస్తకాల పంపిణీ

**లేదా ఇంకొంచెం పవర్‌గా: 'మీ భూమిమీ హక్కు' కింద వెంకటాపురం రైతులకు పట్టాదారు పుస్తకాలు.**

ఏర్పేడు , పెన్ పవర్, ఫిబ్రవరి ,02 :
తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం సీతారాంపేట పంచాయతీ వెంకటాపురం గ్రామ రైతులకు మీ భూమిమీ హక్కు కార్యక్రమం కింద రాజముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను ఏర్పేడు ఎమ్మార్వో శ్రీమతి భార్గవి అర్హులైన రైతులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మార్వో భార్గవి మాట్లాడుతూ, భూమిపై రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భూ రికార్డుల్లో స్పష్టత రావడంతో రైతులకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాల లబ్ధి సులభంగా అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు, ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పేరం ధనంజయులు నాయుడు తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కపాటిపాలెంలో ఘనంగా కానుక మాత ఉత్సవాలు



నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 1.
51వ డివిజన్‌లో వైభవంగా పరిశుద్ధ కానుక మాత సుప్రమహోత్సవం. కపాటిపాలెంలో ఆధ్యాత్మిక సందడి.. అన్నదానంలో పాల్గొన్న పట్టాభిరామిరెడ్డి. నెల్లూరు నగరం 51వ డివిజన్ కపాటిపాలెంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కొండా మల్లికార్జున్ మరియు బాలకృష్ణల ఆధ్వర్యంలో పరిశుద్ధ కానుక మాత సుప్రమహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ శ్రీ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద ప్రజలకు, భక్తులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లపాక అనురాధ, ఇంతియాజ్, మరియు సూరిశెట్టి నరేంద్ర పాల్గొని ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల నుండి గ్రూప్ - 1 కొలువుకి ఉదయ్ శంకర్, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్

(పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 02)



కష్టపడి చదివితే సాధించ లేనిది ఏదీ లేదని తాజాగా విడుదలైన గ్రూప్- 1 ఫలితాలలో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ ఉద్యోగాన్ని సాధించిన మన నెల్లూరు జిల్లా దుత్తలూరు యువకుడు భారతాల ఉదయ్ శంకర్ నిరూపించారువిశ్రాంత ఆర్మీ జవాను భారతాల గంగాధర్, లలిత ల కుమారుడు ఉదయ్ శంకర్ తన విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో పూర్తి చేశారుసమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో భారీ జీతం గల కార్పొరేట్ జాబ్, బ్యాంక్, రైల్వే ఉద్యో గాలను సైతం వదిలి, అకుంఠిత దీక్ష, క్రమశిక్షణ పట్టుదలతో, గత రెండు సంవత్సరాలుగా ఇంటికి దూరంగా, సోషల్ మీడియా దరి చేరకుండా పట్టుదలగా సన్నద్ధం అయ్యి, విడుదలైన ఫలితాలలో అసిస్టెంట్ కమీషనర్ స్టేట్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ అనే అత్యుత్తమ పోస్టికి ఎంపికయ్యారు. కాగా ఈయన కి మన బోగోలు మండలం జక్కే పల్లి గూడూరు గ్రామంతో కుండా అనుబంధం ఉంది, గ్రామ వాస్తవ్యుడు వగ్గాల వెంకట రత్నం బంధువు కావడం వలన గతంలో గ్రామానికి పలుమార్లు వచ్చియున్నారు. తమకి తెలిసిన వ్యక్తికి రాష్ట్ర స్థాయి గ్రూప్ - 1 పోస్టుకి ఎంపికవ్వడం పట్ల జక్కేపల్లి గూడురు గ్రామం లో కూడా ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. గ్రామం లో యువతికి ఆదర్శం గా ఉంటారని గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని, శు భాకాంక్షలను తెలియజేస్తున్నారు

## అంతర్జాతీయ రోబోటిక్ పోటీలలో మదర్ థెరిసా విద్యార్థుల ప్రతిభ

పలమనేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 02,
చెన్నై విట్ విశ్వవిద్యాలయం నందు నిర్వహించబడిన ఏడవ అంతర్జాతీయ స్థాయి రోబోటిక్ పోటీలలో నియోజకవర్గ పరిధి, పెద్దపంజాని మండలంలోని మదర్ థెరిసా పాఠశాల తరపున ఆరుగురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా 8వ తరగతి విభాగం నుండి డి.ప్రణతి ప్రథమ బహుమతి, ఆర్.సతీష్ రెడ్డి ద్వితీయ బహుమతులు, ఎస్. చరణ్, కే.చరణ్ కుమార్ తృతీయ బహుమతులు, మరియు ఏడవ తరగతి విభాగం నుండి సి.జయశ్రీ, ఎం.సాయి వీక్షితరెడ్డి తృతీయ బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు విద్యార్థులను అభినందిస్తూ రాబోయే కాలంలో మరిన్ని బహుమతులు గెలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ బర్క్ మన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలలో తమ పాఠశాల టెక్నాలజీ మరియు శాస్త్రరంగాలలో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే విధంగా తమ పాఠశాల అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఇందులో విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి చేపట్టిన ప్రయత్నాలు ఏంటి

**లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్న**

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 2.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రయత్నాలు వివరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం లోక్‌సభలో కేజీబీవీల అంశంపై పలు ప్రశ్నలు వేశారు. రాష్ట్రంలో 587 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు గాను 490 మాత్రమే పనిచేస్తున్నాయనేది నిజమేనా అని ఆరా తీశారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో కెజిబివిలలో బాలికలు, ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, దివ్యాంగుల నమోదు వివరాలు, జిల్లా వారీగా డ్రాపౌట్ రేటు, రిటెన్షన్ రేటు, ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన వివరాల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 587 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉండగా వాటిల్లో 546 పని చేస్తున్నాయన్నారు. మిగతా కెజిబివిల పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని కెజిబివిలలో ఉపాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి 1:21 గా ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కేజీబీవీల్లో డ్రాపౌట్ రేట్ 0.81 శాతం ఉందన్నారు. రాష్ట్రంలోని 587 కేజీబీవీల్లో 277 టీచింగ్, 1095 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. కేజీబీవీల్లో ఉపాధ్యాయుల నియామకం మరియు ఇతర సేవా విషయాలు రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాల పరిధిలోకి వస్తాయని, వీటిల్లో ఖాళీలను భర్తీ చేయడం నిరంతర ప్రక్రియ అని చెప్పారు.



# కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి కొత్త ఊపిరి - మిన్నల్ రవి, వజ్రం కిషోర్

శ్రీకాళహస్తి , పెన్ పవర్ , ఫిబ్రవరి, 02 :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింతగా దూకుడుగా వెళ్లేందుకు, అభివృద్ధికి సహకరించేలా నిన్నటి రోజు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి బాసటగా నిలుస్తుందని వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి మరియు తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ కొనియాడారు.




డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్లో ఏపీ
ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్... రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు తన బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అటు శ్రీకాకుళం నుండి ఇటు కృష్ణా జిల్లా వరకు ఉన్న సముద్ర తీరం వెంబడి 200 మిలియన్ టన్నుల అతి విలువైన బీచ్ శాండ్ ఖనిజ నిల్వలు ఉన్నాయని తెలిపారు.
హైస్పీడ్ రైల్ కారిడార్
హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు సమకూరబోతున్నాయని, దేశంలో మొత్తం ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ లు ఏర్పాటు చేస్తుండగా... అందులో మూడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లల్లో కవర్ అవుతాయని తెలిపారు. దీని ద్వారా హైదరాబాద్, అమరావతి, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలన్నీ కూడా అనుసంధానం అవుతాయని హర్షం వ్యక్తం చేశారు.
**పోలవరం ప్రాజెక్టుకు ఆర్థిక భరోసా**
నదుల అనుసంధానం ప్రక్రియలో భాగంగా వృధాగా సముద్రంలో కలిసే గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునే ఉద్దేశంతో గోదావరి నదిపై నిర్మిస్తున్న జాతీయ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం ఇదివరకటి లాగానే వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా సుమారు 3,300 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.
డేటా సెంటర్‌కు పన్నుల నుండి ఉపశమనం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే వివిధ కంపెనీల డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ ఇస్తూ కేంద్ర బడ్జెట్ లో ప్రతిపాదనలు పెట్టడం ద్వారా విశాఖపట్నంలో నెలకొల్పే గూగుల్ సహా వివిధ డేటా సెంటర్ లకు భారీ ప్రోత్సాహకంగా ఉంటుందని,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయని సంతోషం వ్యక్తం చేశారు.
**పర్యాటకానికి ఊతం**
పర్యాటకానికి ఊతమిచ్చేలా అరకు రీజియన్ అభివృద్ధి అంశాన్ని కేంద్ర బడ్జెట్లో పెట్టి 'మౌంటైన్ ట్రైల్స్' అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే పులికాట్ సరస్సు అభివృద్ధికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయించి, అక్కడకు వచ్చే వివిధ జాతుల పక్షులను వీక్షించడం కోసం 'బర్డ్ వాచింగ్ ట్రైల్స్' ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పించడం శుభపరిణామం అని కొనియాడారు.
అమరావతి అభివృద్ధికి అండగా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ అభివృద్ధి కొరకు కేంద్ర బడ్జెట్ లో 1,561 కోట్ల రూపాయలు కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పురోభివృద్ధి కొరకు ఎంతో ఉపయుక్తంగా ఉండే విధంగా నిన్నటి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో మనకు నిధులు కేటాయించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి,ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ.... కేంద్రం నుండి మన రాష్ట్రానికి పెద్దయెత్తున నిధులు రాబట్టడానికి విశేషంగా కృషి చేసిన మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, మంత్రి నారా లోకేష్ బాబు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి,మురళీ నాయుడు,గంగనపల్లి రమేష్,కృష్ణమూర్తి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఏరియాలో టైమింగ్ మార్చిప్రజలకు మంచినీటి కష్టాలు తీర్చాలి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 2.
ఈరోజు భారతీయ జనతా పార్టీ బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ యాదవ్ జనతా వారధి కార్యక్రమంలో అర్జీ సమర్పించడం జరిగినది.



1)బుచ్చిరెడ్డి పాలెంనకు మంచినీళ్ల, బస్సులు24 గంటలు ఉంటాయి. అటువంటి బుచ్చిరెడ్డి పాలెం లో ఇప్పుడు బస్సులు 24 గంటలు వస్తుంటాయి మంచినీటికి మాత్రం టైర్మింగ్ ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. బుచ్చిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు మంచినీటి కొళాయి తీసుకోవాలంటే డిపాజిట్ 3000 రూపాయలు నెలకి మంచినీటి పన్ను 30 రూపాయలు కట్టించుకుని 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేవారు. నగర పంచాయతీ గా మారిన తర్వాత కూడా రెండు సంవత్సరాలు అదేవిధంగా కొనసాగించారు.నూతనంగా నగర పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన రెండు నెలలకే ఆనాటి ప్రభుత్వం మంచి నీటి పన్ను డిపాజిట్ 7000 రూపాయలు, నెలకి మంచినీళ్లకు పన్ను 100రూపాయలుగా తీర్మానించి ప్రజల నెత్తిన భారం మోపారు.ఇప్పుడు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ గా మారిన తర్వాత ప్రజలకు మంచినీళ్లు ఉదయం 5 గంటల నుంచి 10గంటల వరకు, సాయంకాలం 5:00 నుంచి 9:00 గంటలు వరకు ఇస్తున్నారు. అంటే రోజుకు 24 గంటల్లో 9 గంటలు మంచినీళ్లు ఇస్తున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ఎక్కువ మంది కూలీ నాలి చేసుకునేవారు,చేనేత కార్మికులు పాడి పరిశ్రమ, అదేవిధంగా వ్యవసాయ కార్మికులు, కర్షకులు మరియు చిరు వ్యాపారస్తులు చేసుకొని జీవిస్తుంటారు, వారు పనులకు పోయి వచ్చే లోపల మంచినీళ్లు రాక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు కూడా మంచినీళ్లు లేక దిక్కులేని స్థితిలో ప్రజలు ఉన్నారు.కావున ప్రజా అవసరాల కోసం ఉదయం 5. గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు సాయంకాలం నాలుగు నుంచి రాత్రి 9 గంటలకు వరకు మంచి నీళ్లు ఇచ్చి ప్రజలు యొక్క ఇబ్బందులు తీరుస్తారని డిమాండ్ చేస్తున్నాం 2) బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ లోని 20వ వార్డు రామచంద్రాపురంలో వీధిలైట్లు వెలగక అధికారంగా ఉంది వీధిలైట్లు వేసి అధికారం నుంచి వెలుగు చూపించాలి 3) పాత ఊరికి కాలువలను పగలకొట్టి కొత్త ఊరికి కాలువ నిర్మించేటప్పుడు జెసిపి తో అడ్డదిడ్డగా పనిచేసే వీధులు లోని రోడ్లు బాగా ధ్వంసం అయినవి వెంటనే రిపేరు చేయాలని అర్జీలు సమర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాషా శ్రీనివాసులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్ బాబు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోళ్ల నరసింహులు అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు జడపల్లి రవణమ్మ బీజేవైఎం మండల అధ్యక్షులు తానా మణికంఠ అర్బన్ ఉపాధ్యక్షులు సందల నాగేశ్వరరావు కోణం శ్రీనివాసులు అర్బన్ కార్యదర్శి గంధంశెట్టి సురేష్ బిజెపి నాయకులు గంగపట్నం శ్రీనివాస్ తేజ నీలం వెంకటేశ్వర్లు ఊకోటి శశి వెంకటాద్రి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు






## శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం, 3 గ్రాములు 430 మిల్లీగ్రాముల బంగారు ముక్కుపుడక

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 2.
వాస్తవ్యులు శ్రీ తాడిబోయిన వెంకట సుబ్బారావు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి అలంకరణ నిమిత్తం సుమారు 3 గ్రాములు 430 మిల్లీ గ్రాములు బంగారు ముక్కుపుడక మరియు శాశ్వత నిత్య అన్నదానమునకు రూ. 50000/- ను భక్తి తో సమర్పించారు. మరియు కోవూరు వాస్తవ్యులు శ్రీ గుంటా చరణ్ హరిత శ్రీ కామాక్షితాయి అమ్మవారికి అలంకరణ నిమిత్తం సుమారు 9 గ్రాములు 170 మిల్లీ గ్రాములు బంగారు నత్తు ను భక్తి తో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి గారు మరియు పాలకమండలి సభ్యులు దాతలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు. తిరుమూరు అశోక్ రెడ్డిచైర్మన్ మరియు ధర్మకర్త మండల సభ్యులు
అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డిసహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

# లడ్డు వ్యవహారాన్ని పక్కదో పట్టించేందుకే.... వైసీపీ కుట్రలు.

-2029 ఎన్నికల్లో టిడిపిదే గెలుపు-ఎమ్మెల్యే పులివర్తి నాని.




తిరుపతి, పెన్ పవర్, ఫిబ్రవరి 2.
రాష్ట్రంలో కల్తీ నెయ్యి లడ్డూ వ్యవహారాన్ని ప్రజల దృష్టి నుండి మళ్లించడానికి వైసిపి కుట్రలు చేస్తూ వారే దాడులు చేసుకుని అధికార కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... 2029 లో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. ఆదివారం చంద్రగిరికి చెందిన వైసీపీ నాయకులు, మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడిన మాటలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు శాంతి భద్రతలను కల్పించడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం చేతులు కట్టుకొని ఉన్నామని, లేకపోతే చంద్రగిరి దాటి జోగి రమేష్ వెళ్లే వారు కారని హెచ్చరించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడికి యత్నించి తద్వారా మంత్రి పదవి పొందిన జోగి రమేష్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయొద్దని, ఎంతో సహనంతో ఉన్న పార్టీ క్యాడర్లను ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కల్పించాలన్నదే వారి ముఖ్య సంకల్పముగా కనిపిస్తోందన్నారు. తనపై హత్యాయత్నం జరిగిన ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నా, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రముఖ ప్రాధాన్యతను ఇస్తున్నానని, మరొక అంశం ఏదీ లేదన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మాజీ మంత్రి అంబటి రాంబాబు అవహేళనగా మాట్లాడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఓ సర్వేలో కూడా వైసిపి గ్రాఫ్ పడిపోయిందని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తున్నామన్నారు. గంజాయి బ్యాచ్ ను ఎట్టి పరిస్థితులను వదలబోమని, మహిళల భద్రతను ప్రామాణికంగా తీసుకుంటున్నామన్నారు. గరుడ వారధిలో మొదట రూపొందించిన ప్రణాళికను పక్కనపెట్టి, మార్పు చేసి భారీగా కమిషన్లు పొందారని ఆరోపించారు. ఎమ్మెల్యేగా తిరుమలలో తనకిచ్చే సిఫార్సు లేఖలకు సంబంధించి అంత నగదును స్వామివారి హుండీలో సమర్పిస్తున్నానన్నారు. అదేవిధంగా టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు తనకు కల్పించే సౌకర్యాలను పక్కనపెట్టి తాగే నీటిని సైతం తన వ్యక్తిగత నగదుతో కొనుగోలు చేస్తారని, కూటమిలో నాయకుల పనితీరు ఇలా ఉంటుందని చెప్పారు.

# బ్రహ్మోత్సవాల నిర్వహణకు పూర్తి సహకారం

-: మాజీ ఎమ్మెల్యే ఎస్‌సీవీ నాయుడు.

శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
శ్రీకాళహస్తీశ్వర మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్ సీ వి నాయుడు కు దేవస్థానం అధికారులు అందజేసి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఆలయ సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ తదితర అధికారులు ఎస్ సి వి నాయుడు ను కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలు అందజేశారు. అనంతరం వేద పండితులు ఎస్ సి వి నాయుడు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు బహుకరించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలని, భక్తులకు సదుపాయాలు కల్పించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్ సి వి నాయుడు సూచించారు. తమవంతు నిర్మాణాత్మ సహకారం అందిస్తామని మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు హామీ ఇచ్చారు.



# ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తహసిల్దార్ నియమించాలి

**- అవినీతి,అక్రమాలకు,దోపిడికి కేరాఫ్ అడ్రస్ తాహసిల్దార్.కార్యాలయంకబ్జాల నుండి పేదల స్థలాలను కాపాడాలనీ ధర్నా:సిపిఐ**

ఎమ్మిగనూర్ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : ఎమ్మిగనూరు కు రెగ్యులర్ తహసిల్దార్ లేక ఆ కార్యాలయం అవినీతి, దోపిడీ,అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న తెలిపారు.సోమవారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరుకు రెగ్యులర్ తాహసిల్దార్ ను నియమించాలని, పట్టణంలో పేదల స్థలాలలు కబ్జాకు గురి కాకుండా కాపాడాలంటూ ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టి అనంతరం సోమప్ప సర్కిల్లో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని లిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి జి. రంగన్న,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమయుల్లా,సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్ తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ మరియు మండలానికి సంబంధించి రెగ్యులర్ తహసిల్దార్ లేక ఇన్చార్జి తహసిల్దార్ ను నియమించి పరిపాలన కొనసాగించడం చాలా దురదృష్టకరమని, ఇన్చార్జి ఉండడం పెద్దగా ఒరిగేది ఏం లేదని,ప్రజలు వారి అవసరాలకు నిమిత్తం కార్యాలయానికి వస్తే కనీసం సంతకాలు చేయడానికి కూడా అధికారులు స్పందించడం లేదని వారు తెలిపారు.అవినీతి రాజమేలుతున్న తాహసిల్దార్.కార్యాలయంపట్టణంలో గతంలో ఇచ్చిన ప్రభుత్వ స్థలాలను కొందరు అమ్ముకుంటున్నారనీ,పట్టా మార్పునకు రూ.20 వేల నుంచి రూ.50వేల వరకు తీసుకుంటున్నారనీ ,ఇటీవల పట్టా మార్పునకు ఓ నిరుపేద వెళ్తే రూ.20వేలు డిమాండ్ చేశారు. డబ్బులు







ఇవ్వకపోవడంతో నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు.చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని విలువైన ఇంటి స్థలాలు, భూము భూముల వివరాలు తప్పుగా నమోదు చేయడం, మార్చడం వంటి ప్రక్రియ గుట్టుగా సాగుతోంది. వీటిని సరి చేయా లంటే విలువను బట్టి వేల నుంచి లక్షల వరకు వసూలు చేయడం జరుగుతుందని రైతులు వారు ఆవేదన వ్యక్తం చేశారు.రెవెన్యూ అధికారులు, సిబ్బంది భూ మార్పుల వల్ల పట్టణంలో ఖాళీ స్థలాలు ఉన్నా ముఖ్యంగా మధ్యతరగతి, నిరుపే దలు ఆందోళనకు గురవుతున్నారు.గ్రామాల్లో వీఆ ర్వోలు అందుబాటులో ఉండరు. సమావేశాలని, శిక్షణ అని మండల కార్యాలయంలోనే అధికంగా ఉంటారు. పనుల నిమిత్తం వచ్చే వారికి బిజీగా ఉన్నామని పని చేయకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు. కార్యాలయం పని సమయం ముగిసిన తర్వాతనే చేయి తడిపిన వారికి పనులు చేస్తారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

దొర్లిన తప్పులను సరి చేసేందుకు సర్వేయర్లు భూమి విస్తీర్ణం, విలువను బట్టి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతు న్నాయి. వీఆర్వోలు కొందరు రాజకీయంగా పైరవీలు చేస్తూ ప్రతి పనికి రైతులు, లబ్ధిదారుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దాదాపు రెండు సంవత్స రాల క్రితం ఏసీబీ దాడుల్లో కార్యాలయంలో నగదు తీసు కుంటూ ఇద్దరు సిబ్బంది పట్టుబడినా అవినీతి తగ్గడం లేదన్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.పట్టణంలో పేదల స్థలాలు కబ్జాల నుండి కాపాడాలనిగతంలో ఎప్పుడు లేకుండా కూటమి ప్రభుత్వంలో కబ్జాలు అధికమయ్యాయని కాబట్టి తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి కబ్జాదారుల కొరలు పీకాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్, సిపిఐ నాయకులు దాదావలి, మల్లికార్జున గౌడ్,బిజి విరుపాక్షి, బీపీ వెంకటేష్,మాలిక్,కాజా,తిమ్మ గురుడు, విజయేంద్ర, హనుమంతు, ఇస్మాయిల్,నరసింహులు, వెంకటేష్,ఆంజనేయ,నరసప్ప, రఫీక్,నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి,

**బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ ని ఆశ్రయించిన బాధితురాలుముక్కరమ్మ**



ఎమ్మిగనూరు పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : పట్టా, రెవెన్యూ రికార్డులు, జూనైన్ సర్టిఫికేట్ ఉన్నాదౌర్జన్యాలుకొనసాగుతున్నాయని ఆవేదనఎమ్మిగనూరు పట్టణానికి చెందిన నిరుపేద కూలీ మహిళ శ్రీమతి ముక్కరమ్మ, భర్త దివంగత రంగన్న (కీ.శే.), ప్రభుత్వం తనకు చట్టబద్ధంగా కేటాయించిన రెండు సెంట్ల నివాస స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి, అందులో తాను అప్పులు చేసి వేసుకున్న గుడిసెను కూడా తనకు దక్కకుండా చేసి జీవనాధారాన్ని పూర్తిగా నాశనం చేశారని ఆరోపిస్తూ న్యాయం కోరుతూ బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారిని కలిసి వినతిపూర్వకంగా వేడుకున్నారు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం, తాను ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన కూలీ కార్మికురాలినని, రెక్కాడితే తప్ప డొక్కాడని స్థితిలో కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నానని తెలిపారు.తనకు ఒక్క కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉండగా, కుమారుడు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో కుటుంబ బాధ్యత మొత్తం తనపై పడిందని, ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నలిగిపోయిన స్థితిలో ఉన్నానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.అప్పటి ప్రభుత్వం తన దయనీయ పరిస్థితిని పరిశీలించి, ఎమ్మిగనూరు పట్టణంలోని న్యూ ఎస్సీ కాలనీ పరిధిలోని సర్వే నంబర్ 99/దీ2, ప్లాట్ నంబర్ 404లో మొత్తం 2.00 సెంట్ల స్థలాన్ని =జదీ/481/98 ప్రకారం 26-01-2005న చట్టబద్ధంగా కేటాయించిందని ఆమె తెలిపారు.ఈ స్థలం పూర్తిగా ప్రభుత్వ మంజూరుతో తనకు అప్పగించబడిందని, అందుకు సంబంధించిన పట్టా పత్రాలు, రెవెన్యూ రికార్డులు, అధికారిక ఎండార్స్మెంట్లు తన వద్ద చెల్లుబాటు అవుతున్నాయని స్పష్టం చేశారు.తనకు కేటాయించిన స్థలం యొక్క దిక్కులుఈ విధంగా ఉన్నాయని బాధితురాలు వివరించారు.ఉత్తరం: ప్లాట్ నంబర్ 403బితూర్పు: రోడ్డుబి

దక్షిణం: ప్లాట్ నంబర్ 405పడమట: ప్లాట్ నంబర్ 385బిఈ నాలుగు హద్దుల మధ్యనున్న ప్లాట్ నంబర్ 404 పూర్తిగా తనకే ప్రభుత్వం కేటాయించిన స్థలమని, ఎటువంటి వివాదానికి ఆస్కారం లేకుండా రికార్డుల్లో స్పష్టంగా నమోదై ఉందని తెలిపారు.అయితే, తనకు ఎలాంటి హక్కు లేని జ్యోతి ఔ/శ్రీ శాంతిరాజు అనే మహిళ, తమ సమీప బంధువులైన కదిరికోట సునిల్ వా/రా కదిరికోట పీతాంబరమప్ప మరియు కానిస్టేబుల్ కదిరికోట వినోద్ వా/రా కదిరికోట పీతాంబరమప్ప వారి పరిచయ వర్గాల అండదండలతో తనపై అక్రమంగా దౌర్జన్యాలకు పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. తన ఇంట్లోని సామగ్రిని బలవంతంగా బయటకు పారవేసి, తాను నివసిస్తున్న గుడిసెకు తాళాలు వేసి లోపలికి రాకుండా చేశారని తెలిపారు.బాధితురాలు తెలిపిన ప్రకారం, జ్యోతికి ఇప్పటికే అదే కాలనీలో ప్రభుత్వం మరో ప్లాట్ కేటాయించి, ఆమె అక్కడ ఇల్లు కూడా నిర్మించుకొని ఇంటి నంబర్ 9-2325/10/4, 3వ లైన్, న్యూ ఎస్సీ కాలనీలో నివసిస్తున్నప్పటికీ, మరొక నిరుపేద మహిళ స్థలాన్ని కూడా ఆక్రమించాలనే ఉద్దేశంతో ఈ అక్రమ చర్యలకుపాల్పడుతున్నారని పేర్కొన్నారు.ఈ అక్రమ కబ్జా వ్యవహారంపై తాను ఎమ్మిగనూరు పోలీస్ స్టేషన్‌లో, ఎమ్మిగనూరు తహసీల్దార్ కార్యాలయంలో పలు మార్లు ఫిర్యాదులు చేసినట్లు ముక్కరమ్మ తెలిపారు.దీనిపై స్పందించిన తహసీల్దార్ =జ(జు) 5719/2020 (తేదీ: 31-03-2021, 26-10-2021, 14-06-2025) ఉత్తర్వుల ద్వారా ఈ స్థలం ముక్కరమ్మదేనని స్పష్టంగా పేర్కొంటూ, పోలీస్ శాఖకు సమాచారం అందజేశారని తెలిపారు. అంతేకాకుండా, తనకు జూనైన్ సర్టిఫికేట్ కూడా జారీ చేశారని వివరించారు.అయినప్పటికీ, అధికారిక ఉత్తర్వులు, రెవెన్యూ ఎండార్స్మెంట్లు ఉన్నా నేటికీ తనకు న్యాయం జరగలేదని, అక్రమ కబ్జాదారుల బెదిరింపుల వల్ల తాను ఆ స్థలానికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని ఆమె వాపోయారు. ఈ నేపథ్యంలో చివరి ఆశగా బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ని కలిసి, ప్రభుత్వం కేటాయించిన నా స్థలాన్ని, అందులో నేను అప్పులు చేసి వేసుకున్న గుడిసెను నాకు తిరిగి ఇప్పించి, నాకు భద్రత కల్పించి, జీవనం సాగించే అవకాశం ఇవ్వాలని" ఆమె వేడుకున్నారని తెలిపారు.బి

బాధితురాలి వేదనను శ్రద్ధగా విన్న శ్రీ బుట్టా శివ నీలకంఠ ఆమె సమర్పించిన పట్టా పత్రాలు, రెవెన్యూ రికార్డులు, ఎండార్స్మెంట్లను న్యాయ నిపుణులతో క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరంగా చేయవలసిన ప్రతి అంశంలో బుట్టా ఫౌండేషన్ ఆమెకు అండగా నిలుస్తుందని, న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.బి

ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన నివాస స్థలాల విషయంలో అక్రమ కబ్జాలు, దౌర్జన్యాలు సహించబోవని, సామాజిక బాధ్యతతో ఇటువంటి బాధితుల పక్షాన నిలవాల్సిన అవసరం ఉందని బుట్టా ఫౌండేషన్ ఈ సందర్భంగాఅభిప్రాయపడిందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ డి నజీర్ అహమ్మద్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



## చింతలపూడి ఎమ్మెల్యేకుశ్రీకాళహస్తి మహా శివరాత్రి ఆహ్వాన పత్రికను అందజేసిన బోర్డ్ మెంబర్ కొప్పర్ల నాగరాజు

శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన పాలక మండల సభ్యులు కొప్పెర్ల నాగరాజు చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కు,అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు కు, వేలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కు,దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ల శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలోనాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా పార్లమెంట్ సాధికారక సభ్యులు కొప్పాక వీరవెంకటసత్యనారాయణ నియోజకవర్గ నారాలోకేష్ యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు మారేశ్వరరావు కలిసి ఆహ్వాన పత్రిక అందించారు.

## వినియోగదారులకు మోసం చేస్తే చర్యలు తప్పవు

**పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేసిన తూనికలు కొలతల శాఖ అధికారులు....**




పత్తికొండ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : పత్తికొండ:వినియోగదారులకు నష్టం వాటి లేదా వ్యాపారులు వివరిస్తే, తూనికలు కొలతల్లో సక్రమంగా లేకుండా వినియోగదారులకు మోసం చేస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆదోని తూనికల కొలతల శాఖ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఆయన కిరాణా దుకాణాలు, హార్డ్వేర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపుల్లో నూనె డబ్బాలు, బియ్యం ప్యాకెట్లు తూకాలు నిర్వహించి వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. నిబంధనలు లేని తక్కువ తూకం గల ఐదు షాపులపై కేసులను నమోదు చేశామన్నారు. ఇందులో మూడు కిరాణం రెండు హార్డ్వేర్ షాపులు ఉన్నాయన్నారు. దుకాణ యజమానులు తప్పకుండా నిబంధనలు పాటించాలని, అలాగే తూనికే యంత్రాలకు తప్పకుండా సిల్ వేయించుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని ఐదు దుకాణాలపై 35 వేల రూపాయలు ఫైన్ విధించామన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ మండలి డివిజన్ అధ్యక్షుడు సూరజ్ నబి, తూనికల కొలతల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రముఖ్యమంత్రి వర్యులు ఫిబ్రవరి 7 కర్నూలు జిల్లా పర్యటన

**సభా ప్రగణ్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ ఏ.సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్....**

ఎమ్మిగనూరు పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : ఎమ్మిగనూర్: రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఫిబ్రవరి 7న కర్నూలు జిల్లా పర్యటన లో భాగంగా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న సందర్భంగా హెలిప్యాడ్, ప్రజావేదిక, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి గారు, ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారు,ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి గారు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ గారు.

## ప్రభుత్వ భూమి ఆక్రమణ

**సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం ఇవ్వాలని ఎమ్మార్వో కు**

## వినతిపత్రం ఇచ్చిన టీడీపీ నేతలు

తొట్టంబేడు. పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :తొట్టంబేడు పంచాయతీలోని బీ.డీ కాలని చెన్నై రోడ్డు ప్రక్కనే విచ్చల విడిగా కోట్ల రూపాయలు విలువ చేసే భూములు ఆక్రమణకు గురయ్యాయని తొట్టంబేడు టిడిపి నాయకులు మండల తాహసిల్దార్ భారతీ కు సమాచార హక్కు చట్టం-2005 ద్వారా సమాచారం ఇవ్వాలని అర్జీ అందజేశారు.తొట్టంబేడు గ్రామ లెక్క దాఖలలో సర్వే నెంబర్లు 70/1, 90/1, 107, 297, 298, 179/1, 319 సంబంధించిన పాత అడంగల్లు,ల్యాండ్ హిస్టరీ, డీకేటి ఫైల్ ,పెయిర్ అడంగల్లుకు సమాచారక చట్టం-2005 చట్ట ప్రకారం సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో తంగేళ్లపాలెం సింగల్ విండో బ్యాంక్ చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు తెలుగుదేశం మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు బాల సుబ్రమణ్యం తదితర నాయకులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ రూపొందించిన టిడిపి క్యాలెండరు ఆవిష్కరించిన మంత్రి సత్య ప్రసాద్

రేపల్లె పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్. హైదరాబాద్ వారు తయారు చేయబడిన తెలుగుదేశం క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ హైదరాబాదు వారు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎన్టీ రామారావు ఆశయాలను కొనసాగిస్తున్నారు. బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ గానీ అదేవిధంగా రక్తదాన శిబిరాలు గాని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మనాలను పొందుతున్న ఏకైక తెలుగుదేశం పార్టీ. నారా భువనేశ్వర్ ట్రస్ట్ చైర్మన్ గా ఉంటూ సమాజానికి మేలు చేసే అనేక కార్యక్రమాలు చేయడం మనమందరం గర్వించదగ్గ విషయం అని సత్య ప్రసాద్ అన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అనగానే అభిమాన సంఘ నాయకులు కొండపల్లి వెంకటేశ్వరరావు రేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక రామకృష్ణ పొలిటికల్ ఎలక్షన్ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి,, యేమినేని సీతా రాము, దాసరి నాంచారయ్య , నాగరాజు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ పార్వతీ అమ్మవారికి రెండు వెండి హస్తాలు బహుకరణ



రేపల్లె పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కొలువైయున్న శ్రీ పార్వతి అమ్మవారికి దాత వెండి వస్తువులు సమర్పించారని దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. శ్రీ పార్వతి అమ్మ వారు పుట్టినరోజు సందర్భంగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన తూనుగుంట్ల రమేష్..నాగ సుధారాణి ల కుమార్తె కీర్తన,అల్లుడు వెలుగూరి శరత్చంద్ర కుమార్ లు రూ 94 వేల విలువ కలిగిన 251 గ్రాముల వెండితో తయారు చేయించిన హస్తాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులకు దేవాలయం నందు అప్పగించిన నేపథ్యంలో పూజ చేసి అమ్మవారికి అలంకరించడం జరిగిందన్నారు. దాతలకు దేవస్థానం కమిటీ ధన్యవాదములు తెలియజేశారు

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అభాగ్యులకు అన్నదానం



రేపల్లె పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
పట్టణ వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భంగా రేపల్లె రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికులకు వాసవి ఆర్యవైశ్య మహిళా సంఘం వారి అమృత ధార ద్వారా ఆకలి బాధను తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు గౌరీ రామకుమారి, మెడ తాటి విజయ, వాడ సుందరి, కే మల్లేశ్వరి, తడవర్తి కనకవల్లి, కాలేపల్లి కృష్ణకుమారి, విశ్వం శెట్టిలక్ష్మీ రాజ్యం పాల్గొన్నారు.

## కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్

బాపట్ల జిల్లా ఇంచార్జ్ రేపల్లె నియోజకవర్గం పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
02.02.26మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కుల,మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేయటం నీచ సంస్కృతికి నిదర్శనమని కుప్పం పులివెందుల కాపు బలిజ మహా పాదయాత్ర రథసారధి వేల్పూరు శ్రీనివాసరావు విమర్శించారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అంబటి నీచమైన వ్యాఖ్యలు అందులో భాగమే నన్నారు.గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి కేవలం సిఎం పదవి కోసం హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టి 400 మంది మరణాల కు కారణభూతులయ్యారన్నారు.వంగవీటి హత్యను 40 సంవత్సరాల కాలం రాజకీయాలు కోసం వైయస్ కుటుంబం వాడుకున్నదన్నారు.లక్షలాది మంది ప్రజలు డిమాండ్ చేసినా రంగా పేరు జిల్లా కు పెట్టకుండా అవమానం జగన్మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేశారన్నారు.అంబటి రాంబాబు ముసుగులో కమ్మ,కాపు కులాల మధ్య చిచ్చు కోసం కుట్రలు చేస్తున్న జగన్.రాజశేఖరరెడ్డి కళ్ళల్లో ఆనందం కోసం కాపు కులాన్ని అంబటి రాంబాబు అవమానం చేశారన్నారు. రాజకీయాల్లో పదవులు కోసం,ఆర్థిక ప్రయోజనాల కోసం బానిసత్వం చేసే వారి పట్ల కులం జాగ్రత్తగా ఉండాలని కోరుతున్నాననీ శ్రీనివాసరావు కోరారు.రాజకీయ బానిసత్వం చేసే వారికి కులం మద్దతు ఉండదన్నారు.ఆత్మ గౌరవం లేని రాజకీయ నాయకులు సమాజం కు అత్యంత ప్రమాదం కరమని ఆయన పేర్కొన్నారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీ పార్వతి అమ్మ వారికి అభిషేకాలు విశేష పూజలు

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె నియోజకవర్గం పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :ధిమాఘ పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన భట్టిప్రోలులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు ప్రతిష్టించబడిన శ్రీ పార్వతి అమ్మవారి జన్మదిన పర్వ సందర్భంగా అమ్మవారికి సహస్రనామ పూజా కార్యక్రమం నిర్వహించారు. మహిళలు,బింది తీర్థం,అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఉదయం బింది తీర్థంతో పురవీధులలో మహిళలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా మరియు కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## టెంకాయలు పూలు నిమ్మకాయల వేలంపాటల ద్వారా రూ.13.91 లక్షల ఆదాయం



గూడూరు పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 : మండల పరిధిలోని కె నాగలాపురం శ్రీ సుంకుల పరమేశ్వరి దేవి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన టెంకాయలు పూలు నిమ్మకాయల వేలం పాటల ద్వారా రూ. 13.91 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వణాధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు గ్రామ పెద్దలు ప్రజలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొదటగా టెంకాయ వేలంపాటను నిర్వహించగా నలుగురు పాట దారులు ఒక్కొక్కరు రూ.20,000 డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. అందులో తెలుగు జయన్న అనే వ్యక్తి టెంకాయల వేలం పాటలో ఎక్కువ మొత్తం రూ.10.30 లక్షలకు వేలంపాడి దక్కించుకున్నారు. అనంతరం పూలు నిమ్మకాయల వేలం పాటలో ఏడుగురు వ్యక్తులు ఒక్కొక్కరు పదివేల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనగా అంగడి గోపాల్ రెడ్డి అత్యధికంగా మూడు లక్షల 61 వేలకు దక్కించుకున్నారన్నారు. ఒక సంవత్సరం పాటు గుడి ఆవరణలో టెంకాయలు , పూలు నిమ్మకాయలు అమ్ముకొనుటకు గాను చేపట్టిన వేలంపాటలు దేవాలయానికి దాదాపుగా రూ. 13.91 లక్షల వరకు ఆదాయం వచ్చినట్లు రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నయోమి గ్రామ పెద్దలు సురేష్ గోపాల్ రెడ్డి డీలర్ మద్దిలేటి ఆలయ సిబ్బంది కేశవ్ ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్ కె పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంబ్రాయిడరీ టైలరింగ్ కోర్సుల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించబడినది

గుంతకల్ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
గుంతకల్:స్థానిక ఎస్.కే.పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) లో 02-02-2026 తేదీన 15 రోజుల వ్యవధి గల ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా"ఏ.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ 15 రోజుల శిక్షణ కోర్సు ద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఎం ఉషా కోఆర్డినేటర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఏ. రవి శంకర్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఈ తరహా నైపుణ్యాభివృద్ధి కోర్సులను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కోర్సుకు కోర్సు కోఆర్డినేటర్ శ్రీమతి బి. వాణి శ్రీ గారు మాట్లాడుతూ, ఈ ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ కోర్సు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని అన్నారు. విద్యార్థులు ఈ 15 రోజుల శిక్షణను నిబద్ధతతో పూర్తిచేసి, భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. చరిత్ర విభాగాధిపతి డా. కె. గోపీ నాయక్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కోర్సు ప్రాధాన్యతను వివరించారు. టైలరింగ్ మెంటర్ వహీదా మాట్లాడుతూ, 15 రోజుల పాటు విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు అవసరమైన నైపుణ్యాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు

### ఐసిడిఎస్ కార్యాలయ అధికారులకు సమ్మె నోటీసు అందించిన

### సిఐటియు ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు....

పత్తికొండ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
పత్తికొండ:ఈనెల 12వ తారీఖున దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె జరుగుతున్న సందర్భంగా పత్తికొండ పట్టణంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ త్రివేణి కి సిఐటియు ఎఐటియుసి నాయకులు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే 12వ తారీకు సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.అంగన్వాడి టీచర్లను ఆయాలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా దించాలని సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలకు సంబంధించిన అనేక డిమాండ్లను పొందుపరిచామని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిట్టెమ్మ, గోపాల్, ఏఐటీయూసీ కాంతమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ బి పి ఎల్ క్రికెట్ స్టేట్ కమిటీలో ఎన్నికైన పత్తికొండ పట్టణానికి చెందిన ఇలియాస్

పత్తికొండ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
పత్తికొండ:డిసెంబర్ 20వ తేదీన కర్నూల్ లో జరిగిన సెలెక్షన్స్ లో ఎస్ బి పి ఎల్ కు పత్తికొండ, ముస్లిం వీధికి చెందిన ఇలియాస్ భాష స్టేట్ టీంలో ఎన్నిక కావడం జరిగింది ఫిబ్రవరి 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు బెంగళూరులోని నాగరత్నం స్టేడియంలో జరిగే సౌత్ భారత్ లో ఆరు టీములు ఆడడం జరుగుతుంది, ఈ టీములతో కలిసి ఇలియాస్ భాష కూడా ఆడటం జరుగుతుందని దీనికి సందర్భంగా పత్తికొండలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని క్రీడలో ఉత్సాహం చూపించే క్రీడాకారులకు చేయూతనిచ్చి ప్రోత్సహించాలని నేను సౌత్ భారత్ క్రీడల్లో ఎన్నికవ్వడం ఎంతో సంతోషకరమని ఎస్ బి పి యల్ నేను ఆడి నా ప్రతిభను చూపించి పత్తికొండ పట్టణానికి మంచి పేరు తెస్తారని వారు తెలపడం జరిగింది.

## ఆర్టీసీ కార్మికులు ఫిబ్రవరి 12న సమ్మెలో పాల్గొనండి

### ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్ పిలుపు....
### యూనియన్ రిజిస్ట్రేషన్ మార్చడం కార్మిక వ్యవస్థను కాలరాయడమే....
### సిఐటియు మండల కార్యదర్శి ఎం.రవిచంద్ర....

పత్తికొండ పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
పత్తికొండ:ఆర్టీసీ కార్మికులు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్, పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక ఆర్టిసి డిపో ముందు కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మండల సిఐటియు కార్యదర్శి ఎం రవిచంద్ర అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్ సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ ఏపీ ఎస్ ఆర్ టి సి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆర్టిసి యాజమాన్యానికి ప్రభుత్వానికి జనవరి 23న సమ్మె నోటీసు జారీ చేసిందని 12న సమ్మెలో ప్రతి ఒక్క ఆర్టీసీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం కార్మికులకు కొద్దిపాటి ఉపశమనాన్ని భద్రతను కల్పించే 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందని వాటిని వెంటనే రద్దుపరిచి 29 చట్టాలను అమలులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు జయప్రకాశ్ రెడ్డి ఆర్టీసీ మెకానిక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎస్సై అఖిలేష్ కుమార్

కే నాగలాపురం పెన్ పవర్ ,ఫిబ్రవరి ,02 :
గూడూరు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం కే నాగలాపురం ఎస్సై అఖిలేష్ కుమార్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారిదిగా విలేకరుల ది ముఖ్యపాత్ర అని అన్నారు మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ను తన చేతుల మీదుగా ఆవిష్కరించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు విలేకరులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొని రావాలని వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు ఎస్ఎం దౌలత్ ఖాన్ గౌరవ అధ్యక్షుడు శరత్ బాబు కార్యదర్శులు మహబూబ్ బాషా అబ్దుల్ లతీఫ్ గౌరవ సభ్యులు ఇస్మాయిల్ ఎర్రన్న ఈసాక్ తదితరులు పాల్గొన్నారు



# రుణ భారతం : ప్రతీ ఒక్కరి తల మీద లక్షన్నర అప్పులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం. చిట్టా పద్దులు సమస్తం అప్పుల వ్యవహారం అని పాడుకోవాల్సిందే. బడ్జెట్ అన్నది చిత్రంగా ఉంటుంది. రాబడి తక్కువగా ఉంటుంది. అయినా సరే భారీ నంబర్ తో బడ్జెట్ తయారు అవుతుంది. మరి ఇంత సొమ్ము ఎలా వస్తుంది అంటే రకరకాలైన అంచనాలు అందులో తెచ్చి పెడతారు. అయినా సరే అంతరం భారీగా ఉంటుంది. మరి ఆ లోటుని ఎలా పూడుస్తారు అంటే అప్పులు తెచ్చి అన్నది సింపుల్ ఆన్సర్. ఇపుడు కేంద్ర బడ్జెట్ లో చూస్తే అదే పరిస్థితిగా ఉంది. ఏకంగా 17.2 లక్షల కోట్ల అప్పులు 2026-27 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం చేయబోతోంది. బడ్జెట్ ని 53 లక్షల కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన తరువాత వచ్చే రాబడులు ఆదాయాలు అన్నీ సరి చూసుకుంటే అప్పులు చేయక తప్పని పరిస్థితి అన్న మాట.

**మోడీ హయాంలో పెరిగింది :**

అప్పులు గత ప్రధానుల హయంలో అంతా కలసి చేసిన అప్పుల కంటే రెట్టింపుగా మోడీ ప్రభుత్వ హయాంలో గత పన్నెండేళ్ళ కాలంలోనే అప్పులు పెద్ద ఎత్తున పెరిగిపోయాయి. దీంతో ఈ దేశంలో ప్రతీ పౌరుడి నెత్తి మీద అప్పు ఉంది. చేతిలో చిల్లి గవ్వ లేదని ఎవరూ చింతించ నక్కరలేదు, ఎందుకంటే అప్పు వారి తలకాయ మీద లక్షల్లోనే ఉంది. ఇంకా అది పెరగబోతోంది కూడా.

**అప్పులు ఎలా తెస్తారు :**

తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ తీసుకుంటే 17.2 లక్షల కోట్ల లోటు ఉంది కదా మరి వీటికి ఏ విధంగా అప్పులు తెస్తారు అంటే దానికి ఒక మార్గం ఉంది అంటున్నారు. డేటెడ్ సెక్యూరిటీలు అలాగే ఇతర మార్గాల ద్వారా ఈ అప్పులను సేకరించి తీసుకుని రావాలని కేంద్రం ఆలోచిస్తోందని అంటున్నారు. వచ్చే ఆదాయం అలాగే పెట్టే ఖర్చుల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తుంది దాంతో భారీగానే ద్రవ్య లోటు ఉంది దానికి పూడ్చుకునే మార్గాలని కేంద్రం అన్వేషిస్తోంది. ఈ క్రమంలో 11. 7 లక్షల కోట్ల రూపాయలు డేటెడ్ సెక్యూరిటీల ద్వారా సేకరిస్తారని అంటున్నారు. అలాగే చిన్న మొత్తాల పొదుపు, ఇతర రుణాల ద్వారా మిగిలిన ఆరు లక్షల కోట్లను సేకరిస్తారు అని అంటున్నారు.

**నెలకు లక్ష కోట్ల వడ్డీ :**

అప్పులు చేయడం ఎవరికైనా బాగానే ఉంటుంది. కానీ అసలు కంటే ముందు వడ్డీ పట్టి పీడిస్తుంది. ఈ క్రమంలో గత వడ్డీల చెల్లింపు పెను భారంగా మారబోతోంది. నెలకు లక్ష కోట్ల పైనే కేంద్ర ప్రభుత్వం వడ్డీలు కట్టాల్సి వస్తోంది అని అంటున్నారు. ఈ వడ్డీలు అసలు అన్నీ కలిసి దేశ ఆర్థిక వ్యవస్థ మీద అతి పెద్ద గుది బండగా మారుతున్నాయని అంటున్నారు. ఇక కొత్త ఆర్థిక సంవత్సరంలో వడ్డీలకు కేంద్రం చెల్లించాల్సిన మొత్తం ఎంత అంటే అక్షరాలా 14,03,972 రూపాయలు అని అంటున్నారు. దానిని కనుక నెలకు విభజిస్తే 1.17 లక్షల కోట్ల రూపాయలుగా ఉందని చెబుతున్నారు

**అప్పుల లెక్క ఇదీ :**

ఇక మోడీ ప్రధానిగా 2014లో అయ్యారు. ఆయన కంటే ముందు అంటే గత ఆరున్నర దశాబ్దాల కాలంలో ఎందరో ప్రధానులు ఈ దేశాన్ని ఏలారు వారంతా కలసి చేసిన అప్పులు చూస్తే అక్షరాలా 55,87,147 కోట్ల రూపాయలుగా ఉంది. అంటే సగటున ఏడాదికి 83 వేల కోట్ల అప్పు అన్న మాట. ఇక మోడీ ప్రధాని అయ్యాక చేసిన అప్పు తీసుకుంటే 1,52,85,363 కోట్ల రూపాయలుగా ఉంది. అంటే సగటున నెలకే 1.10 లక్షల కోట్ల అప్పులు చేస్తున్నారు అన్న మాట. ఇంతలా అప్పులు చేస్తూ రుణ భారతాన్ని రచిస్తున్న తీరు మాత్రం ప్రతీ భారతీయ పౌరుడినీ ఆలోచింపచేస్తోంది అన్నది మాత్రం నిజం.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# గల్లా మాధవి @ చంద్రబాబుపై స్కై రేంజ్ అభిమానం...!

**హైదరాబాద్ పెన్ పవర్:** గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యేగా తొలిసారి విజయం దక్కించుకున్న గల్లా మాధవి.. తాజాగా టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుపై తనకు ఉన్న అనంత అభిమానం చాటుకున్నారు. పార్టీ తరఫున ఏ చిన్న వచ్చినా.. ఎలాంటి సమస్య ఎదరైనా నేనున్నానంటూ.. కొందరు నాయకులు ముందుకు వస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలకు సరైన కౌంటర్లు ఇవ్వాలని.. ఆ పార్టీ లేవనెత్తుతున్న అంశాలపై ధీటుగా స్పందించాలని సీఎం చంద్రబాబు పదే పదే చెబుతున్నారు.అయితే.. కొందరు నాయకులు వింటున్నారు. మరికొందరు నాయకులు తెరమీదికి ఇలా వచ్చి అలా వెళ్లిపోతున్నారు. ఈ సమయంలో ఎమ్మెల్యే గల్లా మాధవి ఓ మహిళా ఎమ్మెల్యేగా రెచ్చిపోయారు. చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ.. పెద్ద ఎత్తున ఉద్యమించారు. తెలుగు మహిళల విభాగం కార్యకర్తలను వెంటబెట్టుకుని అంబటి రాంబాబు కార్యాలయాన్ని ముట్టడించారు. అంతేకాదు.. అంబటికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.ఒక్క గల్లా మాధవే కాదు.. ఆమె భర్త రామచంద్రరావు కూడా.. ఈ నిరసనలో తన వంతు పాత్ర పోషించారు. అంబటి కార్యాలయాన్ని చుట్టుముట్టారు. బేషరతుగా అంబటి సీఎం చంద్రబాబుకు.. క్షమాపణలు చెప్పాల్సిందేనని తేల్చి చెప్పారు. అంతేకాదు.. కార్యకర్తలను కూడా మాధవి ముందుండి నడిపించారు. కష్టకాలంలో టీడీపీ ఎలా స్పందిస్తుంది ? కార్యకర్తలు ఎలా రియాక్ట్ అవుతారు ? అనే విషయాలను ఆమె స్పష్టం చేశారు. దీంతో గుంటూరులో పెద్ద ఎత్తున టీడీపీ ఏకతాటిపైకి వచ్చింది.ఈ పరిణామాలు.. రాష్ట్ర వ్యాప్తంగా కూడా దావాలనంలా వ్యాపించాయి. పెద్ద ఎత్తున చంద్రబాబుకు మద్దతుగా కార్యకర్తలు రోడ్డెక్కారు. గతంలో కూడా చంద్రబాబుపై కేసునమోదై.. ఆయన జైలుకు వెళ్లినప్పుడు.. హుటాహుటిన ఇంత పెద్ద స్పందన రాకపోవడం గమనార్హం. రెండు రోజుల తర్వాత కానీ.. పార్టీ కార్యకర్తలు స్పందించలేకపోయారు. కానీ, తాజాగా మాత్రం ఎమ్మెల్యే గల్లా మాధవి చొరవ తీసుకుని అడుగులు వేయడం.. పార్టీ కార్యకర్తలతో కలిసి ఉద్యమించడం ద్వారా.. పార్టీ విషయంలో ఆమెకు ఉన్న నిబద్ధత, బాబుపై ఉన్న అభిమానాన్ని చాటిందని అంటున్నారు పరిశీలకులు.

# ఆర్థిక మంత్రి చీరపై చర్చ : విధానం ముఖ్యం... వస్త్రధారణ కాదు!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో 'కేంద్ర బడ్జెట్' అనేది కేవలం అంకెల గజబిజి కాదు.. అది కోట్లాది మంది సామాన్యుల ఆశల ప్రతిబింబం.. దేశ ఆర్థిక భవిష్యత్తుకు దిక్సూచి. అయితే దురదృష్టవశాత్తూ గత కొన్నేళ్లుగా బడ్జెట్ రోజున చర్చలు ఆర్థిక లోటు లేదా ద్రవ్యోల్బణం చుట్టూ కాకుండా ఆర్థిక మంత్రి ధరించిన 'చీర' చుట్టూ తిరగడం మన రాజకీయ పరిణతిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఇటీవల నిర్మలా సీతారామన్ వ్యక్తం చేసిన అసహనం కేవలం ఒక వ్యక్తిగత స్పందన కాదు.. అది మన సమాజంలోని లింగ వివక్షతపై సంధించిన అస్త్రం.

**లింగ వివక్షతకు అద్దం పడుతున్న వస్త్రధారణ చర్చ**

నిర్మలా సీతారామన్ అడిగిన ప్రశ్న సూటిగా ఉంది. "బడ్జెట్‌ను ప్రవేశపెట్టేది పురుష మంత్రి అయితే ఆయన వేసుకున్న సూటు లేదా కుర్తా గురించి చర్చించేవారా?" ఈ ఒక్క మాట మన విశ్లేషణల్లో ఉన్న ద్వంద్వ ప్రమాణాలను ఎండగట్టింది. పురుష నాయకుల విషయంలో వారి నిర్ణయాలు, విధానాలు విశ్లేషణకు గురవుతాయి. కానీ ఒక మహిళా నాయకురాలు అత్యున్నత పదవిలో ఉన్నా ఆమె నైపుణ్యం కంటే ఆమె వేషధారణే వార్తల్లోకి రావడం మీడియా, సమాజం యొక్క పితృస్వామ్య దృక్పథానికి నిదర్శనం.

**సంకేతాల వెతుకులాట.. ఒక వ్యసనం**

ఆమె కట్టుకున్న కాంచీపురం చీరకు రాజకీయ రంగు పులమడం, దానిని ఎన్నికల వ్యూహంగా అభివర్ణించడం విశ్లేషకుల అతివాదానికి పరాకాష్ట. ప్రతి ఏటా ఆమె దేశీ నేత కార్మికులను ప్రోత్సహించేలా చేనేత వస్త్రాలను ధరించడం అభినందనీయం. అయితే దానిని ఒక 'ఫ్యాషన్ స్టేట్‌మెంట్'గా మార్చి బడ్జెట్‌లోని కీలక కేటాయింపులను పక్కన పెట్టడం ప్రజాస్వామ్యానికి చేటు. అధికారం ఉన్న మహిళను "ప్రతినిధి"గా చూడకుండా ఒక "ప్రదర్శన వస్తువు"గా పరిగణించే ధోరణి మారాలి.


**చర్చ మారాలి.. దృష్టి కోణం మారాలి**

బడ్జెట్ అంటే సామాన్యుడి పళ్లెంలో ఆహారం, మధ్యతరగతిపై పన్నుల భారం, యువతకు ఉపాధి అవకాశాలు. వీటిపై జరగాల్సిన మేధోమథనం, చీర రంగు లేదా డిజైన్ వంటి అనవసర అంశాల వైపు మళ్లుతోంది. ఆర్థిక వ్యవస్థ స్థితిగతులు, వ్యవసాయ రంగం సంక్షోభం, పారిశ్రామిక వృద్ధి వంటి అంశాలపై పట్టు సాధించాల్సిన చోట గంటల తరబడి వస్త్రాల గురించి చర్చించడం బాధ్యతారాహిత్యం. మహిళా నాయకులను వారి పనితీరు, మేధస్సు , వారు తీసుకునే నిర్ణయాల ప్రాతిపదికన అంచనా వేసినప్పుడే నిజమైన లింగ సమానత్వం సాధ్యమవుతుంది.దనిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను ఒక హెచ్చరికగా భావించాలి. బడ్జెట్ అనేది దేశ ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ణయించే పత్రమే తప్ప ఫ్యాషన్ షో కాదు. మహిళా మంత్రుల వస్త్రాల మీద చూపే శ్రద్ధను, వారు ప్రవేశపెట్టే విధానాల మీద చూపిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది. వస్త్రధారణపై చర్చలు ఆపి.. విధానాలపై విశ్లేషణలు మొదలైనప్పుడే మన రాజకీయ సంస్కృతి గౌరవప్రదంగా మారుతుంది.

# టేబుల్ వద్దకు వస్తే స్క్రీన్ మారేలా వాటే ఐడియా బాస్

**హైదరాబాద్ పెన్ పవర్:** స్మార్ట్ ఫోన్ల రాకతో జీవనశైలి ఎంతలా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో బోర్ కొడుతోందని.. ఎవరితోనైనా మాట్లాడేందుకు ఆసక్తి చూపేవారు. ఇప్పుడు ఆ అవకాశమే లేదు. స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే చాలు.. గేమ్స్ మొదలుకొని.. సోషల్ మీడియా వరకు.. వాట్సాప్ నుంచి ఓటీటీలో సినిమాల వరకు నాన్ స్టాప్ గా ఎన్ని గంటలైనా తమకు తాము ఎంగేజ్ అయిపోవటం కామన్ గా మారింది. ఆ అలవాటు కాస్తా వర్క్ ప్లేస్ లోనూ కంటిన్యూ అవుతున్న పరిస్థితి.తమ అభిరుచులకు తగినట్లుగా పని మధ్యలో బ్రేకులు తీసుకోవటం.. తమకు నేచ్చిన గేమ్ కానీ ఓటీటీలో సిరీస్ కానీ సోషల్ మీడియాలో కబుర్లు కానీ.. వీడియోలు చూసుకుంటూ పనిని వాయిదా వేసే తీరు అంతకంతకూ ఎక్కువైంది. అదే సమయంలో బాస్ కంట పడి తిట్లు తినే ఉద్యోగుల సంఖ్య తక్కువేం కాదు. అయితే.. ఇలాంటి పరిస్థితిని తప్పించుకోవటానికి బెంగళూరుకు చెందిన ఒక టెకీకి వచ్చిన ఐడియా గురించి తెలిసిన వారంతా ఫిదా అవుతున్నారు. ఇంతకూ అతనికి ఆ ఐడియా రావటానికి కారణం.. తనకు నచ్చిన గేమ్ ఆడుతూ బాస్ కంట పడి తిట్టించుకోవటమే.ఇలా తిట్లు తినే పరిస్థితి రిపీట్ కాకుండా ఉండేందుకు అదిరే ఐడియాతో ఒక డివైజ్ ను తయారు చేశాడు. అదేమంటే.. తన కంప్యూటర్ కు ఏఐ వపర్డ్ కెమెరా డివైజ్ ను అమర్చాడు. ఆ కెమెరా పంకజ్ కూర్చున్న టేబుల్ పరిధిలో ఎవరు వచ్చినా గుర్తించటం.. ఆ వెంటనే కంప్యూటర్ స్క్రీన్ ఇన్ స్టంట్ గా కోడ్ ఎడిటర్ గా మారిపోతుంది. ఏఐ, ఆటోమేషన్, రియల్ టైమ్ ఫేస్ డిటెక్షన్ టెక్నాలజీతో ఈ హార్డ్ వేర్ ను రూపొందించాడు.తనకు వచ్చిన ఐడియాను ఎక్స్ లో పోస్టు చేశాడు. దీనికి లక్షలాది వ్యూస్ రావటమే కాదు.. వాటే ఐడియా బాస్ అంటూ మెచ్చుకుంటున్నారు. తన బాస్ తిట్ల దండకం నుంచి తప్పించుకోవటానికి ఈ హార్డ్ వేర్ డివైజ్ తయారు చేసినా.. ఆఫీసుల్లో ప్రైవసీని కాపాడేందుకు ఇదో స్మార్ట్ సొల్యూషన్ గా ఉపయోగపడుతుందని పంకజ్ చెబుతున్నాడు. ఏమైనా బుర్ర ఉన్నోడి ఆలోచనలు ఎలా ఉంటాయనటానికి ఇదో నిదర్శనంగా చెప్పొచ్చు.

# ఎఫైర్ పై నిలదీసిన మామ.. కోడలు ఎంత పనిచేసిందంటే?





**హైదరాబాద్ పెన్ పవర్:** అగ్నిసాక్షిగా వివాహం చేసుకుని పెద్దల సమక్షంలో దాంపత్య బంధంలోకి అడుగుపెట్టి పిల్లలను కని కుటుంబాన్ని కొనసాగించడమే వివాహ వ్యవస్థ యొక్క అసలు లక్ష్యం. కష్టసుఖాల్లో భార్యాభర్తలు ఒకరికి ఒకరు తోడుగా నిలవాల్సిన ఈ పవిత్ర బంధం నేటి సమాజంలో తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటోంది. భార్యాభర్తల మధ్య సరైన అవగాహన, పరస్పర గౌరవం లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా మారుతోంది.ఈ లోటే వివాహేతర సంబంధాలకు దారితీస్తోంది. మొదట రహస్యంగా మొదలయ్యే ఈ అనైతిక బంధాలు, చివరకు కుటుంబాలను కూల్చివేసే స్థాయికి చేరుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇవి దారుణమైన నేరాలకు, ప్రాణనష్టం జరిగే పరిస్థితులకు కూడా కారణమవుతున్నాయి. ఇటువంటి ఘటనలు ఇటీవల దేశవ్యాప్తంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.అటువంటి షాకింగ్ ఘటన ఒకటి తమిళనాడు రాష్ట్రంలోని కడలూరు జిల్లాలో చోటుచేసుకుంది. అక్కడ నివసిస్తున్న ఓ మహిళ, తన భర్తకు తెలియకుండా మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం క్రమంగా ఆమె మామకు తెలిసింది. దీంతో ఆయన కోడలిని నిలదీసి ఇది సరికాదని ఇలాంటి వ్యవహారాల వల్ల కుటుంబ పరువు మంటగలిసిపోతుందని హెచ్చరించారు.కానీ తన అక్రమ సంబంధానికి మామ అడ్డుగా మారడంతో ఆ కోడలు తీవ్ర అసహనానికి గురైంది. ఈ విషయాన్ని తన ప్రియుడితో చర్చించిన ఆమె, చివరకు మామను చంపేయాలనే ఘోర నిర్ణయానికి వచ్చింది. ఇందుకు ప్రియుడి సహకారం తీసుకుంది.ప్లాన్ ప్రకారం మామ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో అతనిపై పెట్రోల్ పోసి, వెంటనే నిప్పంటించారు. ఒక్కసారిగా మంటలు చెలరేగి అతని శరీరం మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో అతడికి సుమారు 70 శాతం తీవ్ర కాలిన గాయాలు అయ్యాయి. మంటల తాకిడిని తట్టుకోలేక అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. బైక్ నడపలేని స్థితిలో కొంత దూరం కాలిన శరీరంతోనే నడుచుకుంటూ రావడం అక్కడున్నవారిని భయాందోళనలకు గురిచేసింది.ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆ వీడియోలను చూసినవారికి ఒళ్లు గగుర్పొడిచే పరిస్థితి నెలకొంది. సమాచారం అందుకున్న తమిళనాడు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో బాధితుడి కోడలు, ఆమె ప్రియుడు సహా మరో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు తమిళనాడు మీడియా వెల్లడిస్తోంది.

వివాహేతర సంబంధాలు ఎలా ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, సమాజాన్నే వణికించే నేరాలకు దారి తీస్తాయో ఈ ఘటన స్పష్టంగా చూపిస్తోంది. చిన్న తప్పు అనుకున్న నిర్ణయం, చివరకు ప్రాణాల మీదికి తెచ్చే ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందన్నదానికి ఇది మరో ఉదాహరణగా నిలుస్తోంది.

# ముద్రగడ లేఖకు బుద్ధా కౌంటర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో లేఖాస్త్రాలు సాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ముద్రగడ పద్మనాభరెడ్డి లేఖ సంధిస్తే ఆయనకు కౌంటర్ గా టీడీపీ నుంచి బుద్ధా వెంకన్న మరో లేఖ వదిలారు. దీంతో ఈ రెండు లేఖలలోని అంశాలు పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తున్నాయి. ముద్రగడ పద్మనాభరెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు మంత్రి నారా లోకేష్ కి లేఖాస్త్రం సంధించారు. గోదావరి భాషలో యాసలో ఆయన రాసిన లేఖలో కాపుల గురించి ప్రస్తావించారు. ఏపీలో చంద్రబాబు జమానాలో కాపులను టార్గెట్ చేస్తున్నారు అని ముద్రగడ తీవ్ర ఆరోపణ చేశారు. చంద్రబాబు ఎపుడు సీఎం అయినా ఇదే వైఖరితో సాగుతున్నారు అని ఆయన విమర్శించారు. 2014 నుంచి 2019 మధ్యలో తనను తన కుటుంబాన్ని వేధించిన బాబు ఇపుడు మాజీ మంత్రి అంబటి రాంబాబు మీద కూడా ఇదే తీరున వేధింపులు చేస్తున్నారు అని ముద్రగడ లేఖలో పేర్కొన్నారు.

**ఎందుకు ఆగ్రహం :**

కాపుల మీద ఎందుకు చంద్రబాబుకు ఆగ్రహం అని ముద్రగడ ప్రశ్నించారు. కాపులను బీసీలలొ చేరుస్తాను అని 2014లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బాబు దానిని నెరవేర్చలేదని దాంతో కాపులు అంతా ఆయన మీద ఆగ్రహంగా ఉన్నారని ముద్రగడ అన్నారు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద ప్రేమతోనే వారు మరోసారి టీడీపీకి ఓటు వేసి గెలిపించారు అని చెప్పారు. మాజీ మంత్రులు అన్న గౌరవం లేకుండా జోగి రమేష్ విడదల రజనీ అంబటి రాంబాబు వంటి వారి మీద ఈ దాడులు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు ఏపీలో రాక్షస పాలన సాగుతోందని ముద్రగడ ఆక్షేపించారు.

**అందరినీ జైలులోనే :**

కేంద్రంతో మాట్లాడి ఏపీలో ఎమర్జెన్సీ పాలన పెట్టించండని, అపుడు ప్రతిపక్ష నాయకులు అందరినీ జైలులో ఉంచేయవచ్చు అని ముద్రగడ సెటైరికల్ గా సలహా ఇచ్చారు. అబద్ధాలు చెప్పకూడదని మా నాన్న మాకు చెప్పేవారు అని ముద్రగడ గుర్తు చేసుకున్నారు ఒక అబద్ధానికి వంద అబద్దాలు చెప్పాల్సి వస్తుందని అన్నారు. అయితే తిరుపతి లడ్డూ విషయంలో చంద్రబాబు అబద్ధాలు చెప్పారని తీరా సీబీఐ ఇచ్చిన నివేదికలో అసలు విషయం బయటపడిందని అందుకే దానిని డైవర్ట్ చేసే ఉద్దేశ్యంతో ఈ రకంగా చేస్తున్నారు అని ముద్రగడ ఆరోపించారు. అయితే చంద్రబాబు ఆ విధంగా కాకుండా తప్పు జరిగింది పొరపాటు అయింది అని ఉంటే ఎంతో గౌరవంగా హుందాగా ఉండేదని ముద్రగడ అన్నారు.

**బుద్ధా కౌంటర్ :**

అయితే ముద్రగడ పద్మనాభరెడ్డి చేసిన కామెంట్స్ లేఖలోని సారాంశం మీద మాజీ ఎమ్మెల్సీ టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న కౌంటర్ ఇచ్చారు. ముద్రగడకు ఇపుడు కాపు కులం గుర్తుకు వచ్చిందా అని అందులో నిలదీశారు. ఆయనకు అవసరం అయినప్పుడే కులం గురించి మాట్లాడమని ఆయన తండ్రి చెప్పారా అని ఎద్దేవా చేశారు. గతంలో చాలా సందర్భాలలో కాపులను వైసీపీ వేధిస్తే అపుడు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు.

**పవన్ భార్యను తల్లిని :**

వైసీపీ హయాంలో పవన్ భార్యను తల్లిని అవమానించినపుడు ముద్రగడకు కాపులు ఎందుకు గుర్తుకు రాలేదని బుద్ధా వెంకన్న ప్రశ్నించారు. అంతే కాదు మంత్రి నారాయణ మీద తప్పుడు కేసులు పెట్టించి హైదరాబాద్ నుంచి చిత్తూరు దాకా తీసుకెళ్ళినపుడు ఆయన కాపు సామాజిక వర్గం అనిపించలేదా ముద్రగడ గారూ అని నిలదీశారు. చంద్రబాబు భార్యను అసెంబ్లీ లోపలా బయటా నానా మాటలు అన్నపుడు ఇపుడు పలుకుతున్న చిలక పలుకులు నాడు ఎందుకు గుర్తుకు రాలేదని వెంకన్న అడిగారు.

**వాటిని సమర్థిస్తారా :**

మాజీ మంత్రి అంబటి రాంబాబు వాడిన బూతులను సమర్థిస్తారా అని ప్రశ్నించారు. అలాగే జోగి రమేష్ చంద్రబాబు ఇంటి మీద చేసిన దాడికి మద్దతు ఇస్తున్నారా అని ముద్రగడని నిలదీశారు. 1994 ఎన్నికల్లో ఓటమి చెంది ఇంట్లో కూర్చుంటే 1999లో ఎంపీ టికెట్ ఇచ్చి పార్లమెంట్ కి చంద్రబాబు పంపించినపుడు చంద్రబాబు మంచి వ్యక్తి అని చెప్పింది ముద్రగడే కదా అని ఫ్లాష్ బ్యాక్ గుర్తు చేశారు.

**అసూయతో లేఖలు వద్దు :**

వాస్తవాలు తెలుసుకుని లేఖలు రాయండి, అంతే కానీ అసూయతో రాయవద్దు అని బుద్ధా వెంకన్న కోరారు. చంద్రబాబు కులానికో మతానికో ప్రాంతానికో చెందిన వారు కాదని, ఆయన ప్రపంచ నాయకుడని అన్నారు. బాబు మీద ఎవరు అసూయ చెందినా ఆయన అంతకంతకు పెరుగుతారు అన్నది గుర్తు పెట్టుకోవాలని ముద్రగడకు సూచించారు. మొత్తానికి ముద్రగడ బాబుకు రాసిన లేఖ దానికి కౌంటర్ గా బుద్ధా వెంకన్న రాసిన లేఖ రెండూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వరల్డ్ కప్ టాప్ స్కోరర్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ రెండూ అతడికే: ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** 2026 టీ20 వరల్డ్ కప్ కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ఈ మెగా టోర్నీని భారత్, శ్రీలంకలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. 2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ చరిత్రలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ చోటు చేసుకుంది . టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్- నెదర్లాండ్ మధ్య జరగుతుంది. వరల్డ్ కప్ కు కేవలం నాలుగు రోజులు మాత్రమే ఉండడంతో క్రికెట్ ఫ్యాన్స్ ఈ మెగా టోర్నీ కోసం ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. సొంతగడ్డపై జరగనుండడంతో టీమిండియా ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. టోర్నీకి ముందు ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ 2026 టీ20 వరల్డ్ కప్ లో టాప్ స్కోరర్ ఎవరో తన అభిప్రాయాన్ని తెలిపాడు. వరల్డ్ కప్ టాప్ స్కోరర్ గురించి మాట్లాడుతూ పాంటింగ్ ఇలా అన్నాడు.. "అభిషేక్ శర్మ స్టార్ బ్యాటర్. ఎక్స్ పీరియన్స్ లేకపోవడం అతనికి సానుకూల విషయం అని నేను భావిస్తున్నాను. 2026 టీ 20 వరల్డ్ కప్ లో అభిషేక్ టాప్ స్కోరర్. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ కూడ కావొచ్చు. అతని హిట్టింగ్ అద్భుతంగా ఉంటుంది. అభిషేక్ ఆడితే ఇండియాకు వరల్డ్ కప్ గెలవడం పెద్ద కష్టం కాదు. ఒకవేళ అతను విఫలమైతే ఇండియా వరల్డ్ కప్ ఆశలు సంక్లిష్టం అవుతాయి. ఈ వరల్డ్ కప్ కు అభిషేక్ ఇండియాకు చాలా కీలకం. నేను అభిషేక్ శర్మ మొదటి కోచ్ ని. 17 ఏళ్ళ వయసులో ఢిల్లీ జట్టులో ఉన్నప్పుడే చాలా ప్రభావం చూపించాడు. అభిషేక్ పై నాకు భారీ అంచనాలు ఉన్నాయి". అని పాంటింగ్ చెప్పుకొచ్చాడు.

**తొలిసారి 20 జట్లతో టీ20 వరల్డ్ కప్:**
ఈ సారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి. ఇండియా, పాకిస్తాన్ , అమెరికా (ఖూూ), నమీబియా, నెదర్లాండ్స్ ఒకే గ్రూపులో ఉన్నాయి. భారత్‌లో జరిగే మ్యాచ్ లు 5 స్టేడియాల్లో జరుగుతాయి. అహ్మదాబాద్, దిల్లీ, కోల్‌కతా, చెన్నై, ముంబయి స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఇక శ్రీలంక లో 3 వేదికల్లో నిర్వహించనున్నారు. ప్రారంభ, ఫైనల్ మ్యాచ్‌లు అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు.

**నెంబర్ వన్ ర్యాంక్ లో అభిషేక్ శర్మ:**
అభిషేక్ శర్మ ప్రస్తుతం టీ20 ఫార్మాట్ లో నెంబర్ వన్ బ్యాటర్ గా ఉన్నాడు.
వరల్డ్ క్రికెట్ లో నెంబర్ వన్ బ్యాటర్ గా కొనసాగుతున్న అభిషేక్ అంచనాలకు తగ్గట్టుగా ఆడుతున్నాడు. ప్రత్యర్థి, వేదిక, బౌలర్ తో సంబంధం లేకుండా తన బ్యాటింగ్ తో బౌలర్లకు చెమటలు పట్టిస్తున్నాడు. న్యూజిలాండ్ తో జరిగిన తొలి టీ20లో కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు చేసి కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఓవరాల్ గా ఈ సిరీస్ లో 45 యావరేజ్.. 250 స్ట్రైక్ రేట్ తో బ్యాటింగ్ చేశాడు.

## ఇలాగైతే కంగారులను కష్టమే: ఆస్ట్రేలియాకు వరుస షాకులు.. వరల్డ్ కప్ నుంచి ముగ్గురు మొనగాళ్లు ఔట్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక వేదికలుగా జరగనున్న టీ20 వరల్డ్ కప్ ముందు ఆస్ట్రేలియా జట్టుకు ఊహించని షాక్ లు తగులుతున్నాయి. కొన్నేళ్లుగా ఆ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్న ఫాస్ట్ బౌలర్స్ పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజల్ వుడ్ అందుబాటులో ఉండడం లేదు. కొన్ని నెలల క్రితం స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇటీవలే వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ టీ20 వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. తాజాగా జోష్ హేజల్ వుడ్ వరల్డ్ కప్ లోని గ్రూప్ మ్యాచ్ లకు దూరం కావడంతో కంగారులకు వరల్డ్ కప్ ముందు కోలుకోలేని దెబ్బ తగిలింది. హేజల్ వుడ్ మడమ గాయంతో బాధపడుతున్నాడు. ఈ స్టార్ పేసర్ ప్రస్తుతం సిడ్నీలో పునరావాసం పొందుతున్నాడు. వరల్డ్ కప్ కోసం ఆస్ట్రేలియా జట్టుతో పాటు జోష్ ఇండియాకు ట్రావెల్ చేయడం లేదు. హేజల్ వుడ్ స్థానంలో సీన్ అబాట్ ను ట్రావెలింగ్ రిజర్వ్ గా ఎంపిక చేశారు. గాయం కారణంగా యాషెస్ సిరీస్ కు దూరమైన ఈ ఆసీస్ పేసర్..పూర్తి ఫిట్ నెస్ సాధించడానికి కష్టపడుతున్నాడు. సూపర్ 8 మ్యాచ్ లకు కూడా హేజల్ వుడ్ అందుబాటులో ఉండడం అనుమానంగా మారింది. హేజల్ వుడ్ తో పాటు మరో ఫాస్ట్ బౌలర్ నాథన్ ఎల్లిస్ కూడా ఫిట్ నెస్ సమస్యలతో బాధపడుతున్నాడు.

**వెన్ను గాయంతో కమ్మిన్స్ ఔట్:**
స్టార్ బౌలర్ పాట్ కమ్మిన్స్ టీ20 వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. వెన్ను గాయం కారణంగా ఈ మెగా టోర్నీ నుంచి కమ్మిన్స్ వైదొలిగినట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. అతడి స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌ను జట్టులోకి తీసుకున్నట్లు తెలిపింది. ఈ మార్పు ఈవెంట్‌కు కమ్మిన్స్ దూరం కావడం ఆస్ట్రేలియాకు భారీ ఎదురు దెబ్బనేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ టీమ్‌లో ప్రధానంగా రెండు మార్పులు చోటు చేసుకున్నాయి. వెన్ను గాయం కారణంగా పాట్ కమ్మిన్స్ మెగా టోర్నీకి దూరం కాగా అతడి స్థానంలో బెన్ ద్వార్షుయిస్‌ను ఎంపిక చేసింది. ఇక, తాత్కాలిక జట్టులో ఉన్న మాట్ షార్ట్‌ను తప్పించి అతని స్థానంలో మాట్ రెన్షాను జట్టులోకి తీసుకుంది. సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయాడు.
పాట్ కమ్మిన్స్, మిచెల్ స్టార్క్, జోష్ హేజల్ వుడ్ త్రయం లేకుండా ఆసీస్ పేస్ బౌలింగ్ కొంచెం బలహీనంగా మారింది. ఇటీవలే పాకిస్థాన్ తో జరిగిన మూడు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను ఆస్ట్రేలియా 0-3 తేడాతో కోల్పోయింది. బ్యాటింగ్ దుర్భేధ్యంగా కనిపిస్తున్నా బౌలింగ్ లో మాత్రం కంగారూల జట్టుకు ఇబ్బందులు తప్పేలా లేదు. స్పిన్నర్ ఆడమ్ జంపా, నాథన్ ఎల్లిస్ పై ఆసీస్ భారీ ఆశలు పెట్టుకుంది. జట్టులో ఎక్కువగా ఆల్ రౌండర్లు ఉండడం కలిసొచ్చే విషయం.

## USAతో ఇండియా 'ఏ' వార్మప్ మ్యాచ్.. అందరి దృష్టి అతడిపైనే.. లైవ్ స్ట్రీమింగ్ ఎందులో చూడాలంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026 వార్మప్ మ్యాచ్ లకు రంగం సిద్ధమైంది. సోమవారం (ఫిబ్రవరి 2) నుంచి వార్మప్ మ్యాచ్ లు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా నేడు ఇండియా ఏ (ఫిబ్రవరి 2) యూఎస్ఏతో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో ఇండియా సీనియర్ జట్టు ఆడడం లేదు. చిన్న జట్టు కావడంతో బీసీసీఐ భారత 'ఏ' జట్టును ప్రకటించింది. జియో హాట్‌స్టార్ యాప్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లోవార్మప్ మ్యాచ్ లు ప్రత్యక్ష ప్రసారమవుతాయి. మ్యాచ్ సాయంత్రం 5:00 గంటలకు ప్రారంభమవుతుంది. డీవై పాటిల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఖూూతో నేడు జరగబోయే మ్యాచ్ లో అందరి కళ్ళు టీమిండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ తిలక్ వర్మపైనే ఉన్నాయి. గత నెలలో విజయ్ హజారే ట్రోఫీ ఆడుతూ తిలక్ గాయపడ్డాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ తో జరిగిన ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ కు దూరమయ్యాడు. పూర్తి ఫిట్ నెస్ సాధించిన ఈ హైదరాబాదీ కుర్రాడు వార్మప్ మ్యాచ్ లో రాణించి గాడిలో పడాలని టీమిండియా యాజమాన్యం భావిస్తుంది. తిలక్ వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉండడంతో తనను తాను నిరూపించుకోవడం ఈ యంగ్ ప్లేయర్ కు చాలా కీలకం. తిలక్ తో పాటు రవి బిష్ణోయ్, రియాన్ పరాగ్ కూడా వరల్డ్ కప్ స్క్వాడ్ లో సుందర్ స్థానంలో ఎంపికయ్యే అవకావం ఉంది. దీంతో వీరిద్దరూ రాణించడం తప్పనిసరి. సోమవారం (ఫిబ్రవరి 2) నుంచి ఫిబ్రవరి 6 వరకు వార్మప్ మ్యాచ్ లు జరుగుతాయి. మొత్తం 5 రోజుల పాటు 15 మ్యాచ్ ల షెడ్యూల్ ను ఏర్పాటు చేశారు. మొత్తం మూడు వార్మప్ మ్యాచ్ లు టీమిండియా ఆడాల్సి ఉంది. ఇండియా ఫిబ్రవరి 4 న సౌతాఫ్రికాతో వార్మప్ మ్యాచ్ ఆడుతుంది. ఇండియా వరల్డ్ కప్ లో ఆడబోయే లీగ్ మ్యాచ్ కు మూడు రోజుల ముందు డీవై పాటిల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు జరుగుతుంది. అమెరికా, నమీబియాలతో జరగబోయే వార్మప్ మ్యాచ్ ల కోసం సీనియర్ జట్టు కాకుండా ఇండియా 'ఏ' జట్టు ఆడనుంది. బీసీసీఐ భారత 'ఏ' జట్టును సోమవారం (ఫిబ్రవరి 2) ప్రకటించింది. భారత ఏ జట్టుకు బదోనీ కెప్టెన్సీ చేయనున్నాడు. స్క్వాడ్ లో తిలక్ వర్మను కూడా ఎంపిక చేశారు. మన్ ధీర్, అశుతోష్ శర్మ, ప్రియాంష్ ఆర్య, ఉర్విల్ పటేల్, పరాగ్ జట్టులో సత్తా చాటడానికి సిద్ధమయ్యారు. ఇటీవల న్యూజిలాండ్ తో జరిగిన టీ20 సిరీస్ లో ఆడిన రవి బిష్ణోయ్ ని ఎంపిక చేశారు. మానవ్ సుతార్, విప్రజ్ నిగమ్ రూపంలో ఇద్దరు స్పిన్-బౌలింగ్ ఆల్ రౌండర్లు ఉన్నారు. గుర్జప్నీత్ సింగ్, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్, అశోక్ శర్మ లతో పేస్ విభాగాన్ని ఎంపిక చేశారు.

# ట్రెండీ అవుట్ ఫిట్ లో మృణాల్ అందాలు.. ఆ లుక్ చూసారా?



టాలీవుడ్‌లో 'సీతారామం'తో ప్రతి ఇంటి అమ్మాయిగా పేరు తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్, ఇప్పుడు తన గ్లామర్ , స్టైలిష్ లుక్స్‌తో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. సంప్రదాయబద్ధమైన పాత్రల్లో ఎంతగా ఒదిగిపోతుందో, మోడ్రన్ బోల్డ్ లుక్స్‌లోనూ అంతే ధైర్యంగా తన బ్యూటీని ఎలివేట్ చేయగలగడం ఆమె ప్రత్యేకత. కేవలం నటనకే పరిమితం కాకుండా, ఫ్యాషన్ ఐకాన్‌గా మారుతూ యువతలో భారీ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. భాషతో సంబంధం లేకుండా తన ప్రతిభతో నేడు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న ఈ భామ, ఫ్యాన్స్ మనసుల్లో చెరగని ముద్ర వేస్తోంది.



**మోడ్రన్ లుక్‌లో వెలిగిపోతున్న మృణాల్:**
తాజాగా ఇన్స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్న ఫోటోల్లో మృణాల్ ఠాకూర్ సరికొత్త స్టైలిష్ మేకోవర్‌తో కనిపిస్తోంది. ఈ పిక్స్‌లో ఆమె ధరించిన మోడ్రన్ అవుట్‌ఫిట్ ఆమె పర్సనాలిటీకి పర్ఫెక్ట్‌గా సరిపోయింది. కెమెరా కళ్లకు తన చూపులతో మంత్రముగ్ధులను చేస్తూ, ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ ఫోజులు ఫ్యాషన్ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా ఆమె హెయిర్ స్టైల్, ఇయర్ రింగ్స్, సింపుల్ మేకప్ మరియు ఆ యాటిట్యూడ్ ఈ ఫోటోలకు ఒక వింటేజ్ క్లాసిక్ టచ్ ఇచ్చాయి. ఆధునికతను, క్లాస్‌ను మిక్స్ చేస్తూ మృణాల్ చేసిన ఈ ఫోటో షూట్ చూస్తుంటే, ఆమె కేవలం నటి మాత్రమే కాదు, ఒక పర్ఫెక్ట్ మోడల్ అని కూడా నిరూపిస్తోంది.

**సినిమా ప్రయాణం:**
కెరీర్ హిట్స్ , క్రేజీ ప్రాజెక్ట్స్ తో మృణాల్ కెరీర్ ప్రస్తుతం గోల్డెన్ ఫేజ్‌లో ఉంది. తెలుగులో 'సీతారామం', 'హాయ్ నాన్న' వంటి క్లాసిక్ సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న ఈమె, గత ఏడాది తెలుగులో సినిమా లేకపోయినా బాలీవుడ్ లో సన్ ఆఫ్ సర్దార్ 2 మూవీతో అలరించింది. 2023 లో వచ్చిన హాయ్ నాన్న సినిమా సక్సెస్ తరువాత వరుసగా ఆమె నుండి మూవీస్ వస్తాయి అని అనుకున్నారు. అనుకున్నట్టు గానే విజయదేవరకొండ సరసన 2024లో ఫామిలీ స్టార్ వండి మూవీ లో నటించారు.కానీ సినిమా అంతగా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఇక తెలుగులో ఆమె సినిమా కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆమె రాబోయే చిత్రాల విషయానికి వస్తే, తెలుగులో అడవి శేష తో డెకాయిట్ మూవీలో నటిస్తున్నారు. ఇక బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ప్రభాస్ 'ఫౌజి' (ఖీఖబయిఱ) సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి, ఇది నిజమైతే టాలీవుడ్‌లో ఆమె క్రేజ్ ఆకాశాన్ని తాకడం ఖాయం. అలాగే హిందీలో వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ తన కెరీర్‌ను చాలా ప్లాన్డ్‌గా ముందుకు తీసుకెళ్తోంది. అందానికి కేవలం రూపమే కాదు, ఆత్మవిశ్వాసం కూడా తోడైతే ఎలా ఉంటుందో మృణాల్ ఠాకూర్‌ను చూస్తే అర్థమవుతుంది. అటు వెండితెరపై నటనతో, ఇటు సోషల్ మీడియాలో తన స్టైల్‌తో మృణాల్ చేస్తున్న హంగామా ఇప్పుడప్పుడే తగ్గేలా లేదు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలతో ఆమె మనల్ని అలరించాలని కోరుకుందాం.



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965